# నేటిధాత్రి ®
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY
TELUGU DAILY








గురువారం 1-08-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 103 రూ॥ 6.00





# కల్తీ..కల్తీ... కల్తీ!



## ప్రజల జీవితాలతో చెలగాటం



ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888





- ఎక్కడ విన్నా ఇదే మాట!
- తిండి దగ్గర నుంచి అన్నీ కల్తీలే!
- నూనెల్లో కల్తీ. ▸▸ నెయ్యిలో కల్తీ
- కల్తీ లేని వస్తువు పేరు చెప్పలేం. ▸▸ వ్యాపారమంతా మోసం
- మంచినీటి నుంచి మందుల దాకా కల్తీ.
- ఉప్పు నుంచి పప్పు దాకా కల్తీ.
- కుకింగ్ ఆయిల్ నుంచి హెయిర్ ఆయిల్ దాకా...
- ప్రతి వస్తువు కల్తీయే.. ▸▸ పాల నుంచి పెగ్గుల దాకా...
- బియ్యంలో రాళ్లు కలిపే కాలం పోయింది.
- బియ్యమే కల్తీ చేస్తున్న కాలమొచ్చింది.
- మంచి తనం మాయమైంది...
- పాపం...పుణ్యం చెప్పుకోవడానికి మిగిలింది.
- కల్తీ లేని వస్తువు వెతికినా దొరకని పరిస్థితి వచ్చేసింది.
- కల్తీ లేకుండా బతకడమే కష్టమయ్యే కాలం దాపురించింది.

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కల్తీ..కల్తీ..ఈ మాట వింటేనే ప్రజల గుండె గుబెల్ మంటోంది. అయినా ప్రజలు చేయగలిగిందేమీ లేక, కల్తీలను కూడా లెక్క చేయకుండా సర్దుకుపోతున్నారు. తానే నీటి నుంచి, తినే తిండి దాకా అన్నీ కల్తీ అని తెలిసినా చేసేదేమీ లేక, కల్తీ అనే పదమే లేకుండా నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లడం లేదంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వాలకు పట్టింపు లేదు. చట్టానికి తీరిక లేదు. పట్టుకునేందుకు వ్యవస్దలకు సమయం లేదు. దాంతో సామాన్యుడు కల్తీల మీద పోరాటం చేసే శక్తిలేక, ఉరుకుల పరుగుల జీవితంలో తనను తాను నిందించుకుంటూ బతుకులీడుస్తున్నాడు. కారణం తన అశక్తత. తన అసమర్ధత. తన శక్తి హీనత. బతుకు పోరాటంలోనే అలసిపోతున్న సగటు వ్యక్తి వ్యవస్ధల మీద పోరాటం చేసేందుకు జంకుతున్నాడు. ఒకప్పుడు తప్పును తప్పని నిలదీసేందుకు వెనుకాడేవారు కాదు. కాని ఇప్పుడు తప్పును తప్పని చెప్పడానికి వెనుకాడుతున్నాడు. ఒక రకంగా చెప్పాలంటే భయపడుతున్నాడు. మనకెందుకు లే అని పారిపోతున్నాడు. అలా జీవితంలో సర్ధుకుపోవడం మేలనుకుంటున్నాడు. పిరికి తనం అలవాటు చేసుకుంటున్నాడు. తనను తాను మోసం చేసుకుంటున్నాడు. ఇది సమాజంలో ఏ ఒక్కరి పరిస్ధితి కాదు. సామాన్య ప్రజల నుంచి మొదలు ప్రభుత్వాలలో కీలకభూమిక పోషిస్తున్న పాలకులు కూడా పట్టించుకోవడం మానేశారు. అందుకు కారణాలు కూడా వున్నాయి. రాజకీయ పార్టీలకు ఫండ్స్ కావాలి. పాలకులకు ఆస్దులు కావాలి. అంటే వ్యాపారులను వసూలు చేసుకోవాలి. అంటే వ్యాపారులు వారి కనుసన్నల్లో వుండాలి. ఇంతకు మించి పెద్దగా ఆలోచించడానికి ఏమీ లేదు. అయినా ఆ పాలకులే కల్తీని సేవిస్తున్నారు. భుజిస్తున్నారు. పేరు పెద్ద ఊరు దిబ్బ అన్నట్లు మనం ఉదయం లేచిన నుంచి పడుకునే వరకు ప్రతిదీ కల్తీనే వాడుతున్నాం. ఉదయం లేచిన వెంటనే తాగే నీళ్లు కల్తీ. కాని వాటిని కొనుగోలు చేసి మరీ తాగుతున్నాం. మన తాగే కాఫీ కల్తీ. టీ కల్తీ. ఆఖరుకు పాలు కల్తీ. పాల విషయానికి వస్తే ఎలా తయారు చేస్తున్నారో కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నారు. కాని పాలకులు ఏం చేయలేకపోతున్నాడు. వాళ్లు కూడా అవే పాలను తాగకుండా వుండలేకపోతున్నారు. పాకెట్ పాలకు అలవాటు పడ్డాము. అవి ఎలా వస్తున్నాయో చూస్తూనే వున్నాం. ఒక వేళ స్వచ్ఛమైన పాలను కనీసం పల్లెల్లోనైనా దొరుకుతున్నాయా? అదీ లేదు.

గేదెల రక్తాన్ని పాలగా మార్చేలా వాటిని ఇంజక్షన్లు చేస్తున్నారు. లీటరు పాలిచ్చే గేదే నుంచి రెండు లీటర్లు పిండేస్తున్నారు. గేదెలను హింసిస్తున్నారు. అలాంటి పాలను తాగడం వల్ల మన శరీరాలలో అనేక మార్పులు వస్తున్నాయి. రోగాలు దరి చేరుతున్నాయి. గేదెలకు ఇచ్చే ఇంజక్షన్ల మూలంగా మన శరీరంలో హార్మోన్లు సమతుల్యత దెబ్బతింటోంది. ఆడపిల్ల జీవితాలను చిదిమేస్తుంది. గతంలో ఒక వయసు వస్తే తప్ప ఆడపిల్లలో మార్పులు వచ్చేవి కాదు. కాని ఇలాంటి కల్తీ వస్తువుల వాడకం మూలంగా వారిలో హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటోంది. ఇక మనం వంటింట్లో వాడే మంచినూనె గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రస్తుతం రిఫైండ్ ఆయిల్ అని నిత్యం వాడుతున్న మంచినూనే ఎలా తయారు చేస్తున్నారో అందరికీ తెలుసు. రిఫైండ్ ఆయిల్ అనేది కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారంగా మారిపోయింది. అనేక కంపనీలు ఉద్భవించాయి. ప్రభుత్వాలు ఆ కంపనీలకు ప్రోత్సహిస్తున్నాయి. వాటి స్ధాపనకు అన్ని రకాలుగా సహకరిస్తున్నాయి. అసలు రిఫైండ్ ఆయిల్ తయారీ విధానం ఎలా వుంటుందనేది మీడియా కూడా కళ్లకు కట్టినట్లు చూపిస్తూనే వుంటుంది. కాని చేసేదేమీ లేదు. గత రెండు దశాబ్ధాల క్రితం వరకు కనీసం పల్లెల్లో పొద్దు తిరుగుడు పువ్వు పంట కనిపించేది. కాని గత పదేళ్లుగా ముఖ్యంగా మన తెలంగాణలో పొద్దు తిరుగుడు సాగు అన్నది కంటికి కనిపించడం లేదు. దేశ వ్యాప్తంగా కూడా దాని సాగు కనుమరుగైంది. దేశంలో విస్తారంగా పొద్దు తిరుగుడు పువ్వు పండిన సమయంలో ఎక్కడా సన్‌ఫ్లవర్ ఆయిల్ నూనే కనిపించేది కాదు. కనీసం ప్రభుత్వం రేషన్ షాపుల్లో కూడా విక్రయించేవారు కాదు. దేశంలో రేషన్ షాపుల్లో పామోలిన్ నూనెను సరఫరాచేసేవారు. కాని ఎక్కడా సన్‌ఫ్లవర్ సరఫరాచేసేవారు కాదు. ప్రభుత్వ వసతీ గృహాలలో కూడా గత ఇరవై ఏళ్ల క్రితం వరకు పామోలిన్ నూనెను సరఫరా చేసేవారు. సన్‌ఫ్లవర్‌కు తావులేదు. చోటు లేదు. ఇప్పుడు మన దేశంలోనే ఎక్కడా దాని సాగు లేదు. కాని సన్‌ఫ్లవర్ నూనె మాత్రమే మార్కెట్‌ను ముంచెత్తుతోంది. మరి ఎక్కడినుంచి వస్తోందన్న దానిపై సమాధానం చెప్పేవారు లేరు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పొద్దుతిరుగుడు గింజలతో, క్రూడ్ ఆయిల్ మిక్స్ చేసి, కొన్ని వందల సెంటీగ్రేడ్‌లో వేడిచేసి, రకరకాల కెమికల్స్ కలిపి సన్‌ఫ్లవర్ ఆయిల్ తయారు చేస్తున్నారు. దాని వల్ల ప్రజల ఆరోగ్యాలకు పెద్దఎత్తున ప్రమాదం ఎదురౌతుందని తెలిసినా పాలకులకు పట్టిలేదు. కారణం మన దేశ జనాభాకు అవసరమైన పంటలు లేవు. దిగుబడి అవకాశంలేదు. మార్కెట్‌లో పొద్దు తిరుగుడు గింజలు కిలో కనీసం రూ.400లకు పైగా రేట్ వుంది.

ఒక కిలో నూనెరావాలంటే కనీసం మూడు కిలోలు అవసరం. ఒక కిలో సన్‌ఫ్లవర్ ఆయిల్ నాచురల్ నూనె కావాలంటే సమారు.1200 రూపాయలు చెల్లించాల్సిందే. కాని రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ మల్టీ నేషనల్ కంపనీలు అందమైన ప్యాకింగ్‌లలో, ప్లాస్టిక్ టిన్‌లలో లీటర్‌ను రూ.120కి విక్రయిస్తున్నారు. ఇదెలా సాధ్యం అని ఎవరూ అడగరు. పూర్తిగా నాణ్యమైన సన్‌ఫ్లవర్ నూనె కొనుక్కోలేము. మన జీవితాలకు, వచ్చే జీతాలకు అన్నీ నాణ్యమైన వస్తువులుకొనుగోలు చేయలేం. అందుకు మనం సర్ధుకుపోతున్నాం. మల్టీ నేషనల్ కంపనీలు తయారు చేసి ఇచ్చే నాసిరకం మంచినూనెను చౌకగా కొనుక్కుంటున్నాం. అదేదో సినిమాలో కోడిని వేలాడదీసుకొని చికెన్ తింటున్నట్లు భ్రమపడుతూ భోజనం చేసినట్లు, రిఫైండ్ ఆయిల్ చాల మంచిందని వాడుకుంటున్నాం. ఆకలి తీర్చుకుంటున్నాం. తర్వాత వచ్చే ఆపద సంగతి తర్వాత చూసుకుందామని వాయిదా వేసుకంటున్నాం. ఆరోగ్యాలు పాడైపోతున్నాయని లబోదిబో మంటున్నాం. ఓ ముప్పై ఏళ్లక్రితం గుండె జబ్బులు అంటే ఎవరికీ తెలియవు. బిపిలు షుగర్ వ్యాధులు వున్నట్లుకూడ చెప్పుకున్న సందర్భాలు లేవు. కాని ఇప్పుడు వయసుతో సంబంధం లేదు. చిన్న వయసుల్లోనే షుగర్లు వస్తున్నాయి. బిపిలు పెరిగిపోతున్నాయి. అందుకు కారణం మనం వాడుతున్న కల్తీ ఆహార వస్తువులు. ఉత్తరాధిన కొండ కోనల్లో జీవనం సాగించే ప్రజల్లో థైరాయిడ్‌సమస్యలుంటాయి. వారి కోసం తయారుచేసిన ఐయోడైజ్డ్ ఉప్పు ఇప్పుడు దేశమంతా అమ్ముతున్నారు. మైదాన ప్రాంతాలలో థైరాయిడ్ జబ్బులకు కారణమౌతున్నారు. అయినా మనం ఫ్లూర్ ఫ్లో ఉప్పు కావాలని కొంటున్నాం.

సముద్రం నుంచి నేరుగా వచ్చే ఉప్పులో వుండే ఖనిజాలతో కూడిన ఉప్పును దూరం చేసుకున్నాం. మార్కెట్‌లో కనీసం అలాంటి ఉప్పు విక్రయాలు కూడా ఎప్పుడో ఆగిపోయాయి. జనాలు కొనడం మానేశారు. వ్యాపారులు అమ్మడం మానేశారు. ఒకప్పుడు అల్లం వెల్లుల్లి మన సంప్రదాయం ప్రకారం వాడకపోయేవారు. ఎప్పుడో పైత్యం చేస్తే అల్లం వాడేవారు. కాని వెల్లుల్లిని తక్కువగా వాడుతుండేవారు. కాని ఇప్పుడు అల్లం వెల్లుల్లి లేకుండా వంటలు చేయడంలేదు. దాంతో ఈ వ్యాపారం కూడా పెద్దపెద్ద కంపనీలకు కాసుల వర్షం కురిపిస్తోంది. అయితే ఇక్కడ పాడైపోయిన అల్లాన్ని, వెల్లుల్లిలను పేస్టులు చేసి, అందులో ఆసిడ్ లాంటి భయంకరమైన కెమికల్స్ కలిపి నిలువ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఇక మన సంప్రదాయ తినుబండారాలు, నేతిమిఠాయిలు అంటే అందరికీ ఎంతో ఇష్టం. ఇటీవల ఎమరాల్డ్ అనే ఓ స్వీట్ తయారీ దారులు పైకి మాత్రం పూర్తి ఆర్గానిక్ అని ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేయడం చూశాం. అంటే ప్రజల బలహీనతలను కూడా పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేసిన మిఠాయిలు అంటూ, కల్తీ మిఠాయిలు అంటగడుతున్నారు. జనాలను నిండా ముంచుతున్నారు. అసలు ఏం తినాలన్నా భయపడే పరిస్ధితులు సృష్టించిన కల్తీగాళ్లే, ఇవి తింటే తప్ప గతి లేదన్న రోజులు తీసుకొస్తున్నారు. కల్తీ తయారీ ఆపాల్సిన సమయంలో, మన శరీరాలను కల్తీలకు అలవాటు చేస్తున్నారు. మనం చేయగలిగిందేమీ లేదు. వాడకుండా వుండకుండా వుండలేము. కాలంతోపాటు మనం మౌనంగానే కల్తీలను తింటూ కాలం వెల్లవెచ్చడం తప్ప చేసేదేమీ లేదు.! అయ్యో..అనుకోవడం తప్ప ఆగేది లేదు!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం








Thursday 1-8-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 103 Rs 6.00






Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

# Winning Is To Power.....
# Defeat Is To Fight

- If neglect the people...fate will reverse
- Defeat is not a fault...not knowing the mistake is error
- Keeping blame on people is erroneous
- 'People have to elect me' is the statement of foolishness
- Not coming to Assembly shows Jagan's cowardice
- It is the indication of moving away with timidity
- Introspection is essential on reasons for defeat
- People are rulers in democracy
- They will decide who is the ruler
- Saying lot has done to the people is nothing but foolishness
- Blaming the people is not good for leaders who gave them power
- No leader is ready to spend his own money for people
- Good governing is decided by the people not by leaders
- Try to win the hearts of people once again
- 'We give acceptable rule to people' this assurance should be given
- Every time work hard to get appreciation from the people

HYDERABAD,NETIDHATHRI:

There are lot of criticisms coming on the statement given by Jagan 'I will not attend Assembly'. Especially his sister Sharmila is also not hesitated to point out his decision. After electing as MLA not attending the Assembly is nothing but accepting his failure, she criticised. When not willing to attend Assembly, it is better to resign and after doing like that if you are willing to go either to Australia or forests in Africa nobody bothers, she added. If such type of criticisms came from either TDP or Janasena nobody will get worried. But these criticisms are coming from own sister Sharmila. This is the main reason for such a popularity is coming for her comments. Her comments put Jagan in a critical situation where he is unable to give proper answer. In 2019 people gave 151 MLAs to YSRCP where TDP satisfied with 23 seats. Then Chandrababu never had tried to mistaken the people. He attended the Assembly sessions in humble manner. Even some of his MLAs gone out of the party, simply he came to Assembly with his remaining MLAs. In Assembly when YSRCP continuously tried to oppress his voice, he didn't turn back and continued his struggle. Finally at the age of 73, when he was put in behind the bars also Chandrababu didn't lost his hopes. After coming out of the Jail, he began to roar like lion against Jagan. He challenged Jagan and fought till elections for the defeat of Jagan. Now Chandrababu remain as best example for leadership and proved himself as statesman. In public life there is no place for individual aspirations. Demanding like 'I will attend Assembly when opposition leader status given' is not good for Jagan. Such statements only create scorn among people against him. When people not given such a chance, there is no reason for him for demanding for that status.

If people gives power then I will sit in the chair...if defeated I will confined to house...such statements never give radiance to a leader who has rouse to the level of Chief Minister. When crores of people voted to power, not giving proper governing to the state is the fault of the leader. After knowing about the inability of the leader, when people through him out of power, 'Not voting in favour of my party is the fault of people' saying like this is never acceptable to anybody. Unfortunately the present opposition leaders' attitude in Telugu States has been reflecting this trend. Here Telangana opposition leader KCR somewhat different to Jagan. He continued his struggle for separate state for fourteen years. He united all Telangana people for the cause of separate state. He led the movement and at one stage he had gone to the edge of death. After attaining the state he became Chief Minister and continued in power for ten years. During his tenure he had taken up so many developmental works for Telangana. Whatever he wants to do for Telangana he completed. He had shown his ability with his doings. In overall he had worked more than his strength. At present, age factor preventing him to go into the masses as like in Telangana Movement. Still he has the ability to mesmerise people with his bullet like words. The situation of Jaganmohan Reddy is totally different to that of KCR. Jagan came into power in hierarchical manner after his father. Especially he went into the people explaining how his father deceived and finally came into power with sympathy gained. He never sat ideal, he also always mingle with people. But now his sayings cause to get leanness among the people. At the same time his attitude has sending wrong signals to people that he is in politics only to attain power. After sudden demise of YS Rajasekhar Reddy, he gained lot of sympathy among Telugu people. Then he wants to become Chief Minister but Congress High Command turn against his will and made Rosaiah as Chief Minister. Antagonised Jagan resigned to Congress party and came out with 17 MLAs who stood in support of him. Then he went into the people in the name of 'Odarpu Yatra' and gained lot of sympathy. Then he made the 17 MLAs to resign and fought the elections. Out 17 MLAs, 15 emerged victories and two lost their election.

Pilli Subhashchandrabose who resigned his minister post for the sake of Seemandhra lost the election. Konda Surekha from Telangana stood behind Jagan also lost her seat. But after elections Jagan emerged as strong leader in united Andhra Pradesh but that gained strength still not enough to attain the power. In next election his party won 60 seats. Then again Jagan went into the people, with 'padayatra' he became very close to Andhra people. He announced 'Navaratna' programme for development. This time people gave him 151 seats which can be said as unprecedented victory. This time he misused his power by initiating vindictive actions against Telugudesam leaders. He implemented welfare schemes in large scale for one section of people those caused to raise confidence in Jagan. One year after coming to power, Corona spread in the state. Like that two year time period completed. Even after that Jagan confined to his home and never visited secretariat. Leaders were unavailable for people. With this there raised negativity among people against the government.

Jagan not identified the changing scenario which led to rise of Telugudesam. At the same time Janasena also established itself at bottom level. Jagan totally relayed on his 'Navaratnas'. He never expected that these schemes totally make him collapse. In this mean time Chandrababu Naidu copied the Jagan schemes and adding additional amount to them continued his campaign and finally attained success. In Telangana elections were held six months before of Andhra Pradesh. Congress added additional flavour to KCR schemes and went into poll which turned gainful for party and came to power by pull down strong KCR. The same formulae implemented by NDA in Andhra Pradesh. Even then Jagan might have become alert that had not occurred. Finally Jagan lost the political game and came down from the power. Now it is not time for Jagan to afflict for the loss. At the same time it is not proper for him to demand the status of opposition leader. Janasena which is in NDA alliance got more seats compare to YSRCP. Jagan must keep this fact in his mind. When lost the Chief Minister post, he has to start his struggle from now onwards to come back into power. It is not good for him to fight for opposition leader post. This will lessen his stature. Why Jagan has forgotten this simple logic is remain an unknown mystery.

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాత వార్త నిజదర్పణం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

గురువారం 1-08-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 103 రూ|| 6.00

## ద్రవ్య వినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం



- సభలో గందరగోళం మధ్యనే బీల్లు పాస్
- అనంతరం సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీ ద్రవ్యవినమియ బిల్లుకు ఆమోదం తెలిపింది. వాదాపవాదాలు, చర్చలు, ఉప చర్చల అనంతరం సభ బిల్లను ఆమోదించింది. తొలుత

6 లో



# రాజకీయ చర్చలతో దద్దరిల్లిన అసెంబ్లీ

## ద్రవ్యవినిమయ బిల్లుపై పక్కదారి పట్టిన చర్చ

- వ్యక్తిగత విమర్శలు..దూషణలకే పరిమితమైన నేతలు
- గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేసిన కేటీఆర్
- కేటీఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన సీఎం రేవంత్, మంత్రులు

12 లో



## గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్

6 లో



## జీఎస్టీ వాతలపై గళం విప్పిన గడ్కరీ

- జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై 18శాతం జీఎస్టీయా?
- ఇది వ్యక్తి కష్టం, ఆరోగ్యాలపై పన్ను విధించడమే
- వెంటనే దృష్టి సారించాలంటూ నిర్మలా సీతా

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
జీఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా..తొలిసారిగా అధికార పక్షంలోనూ చర్చ

6 లో




## తెలంగాణలో రైతురుణ మాఫీ పండుగ కొనసాగుతోంది

హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్

12 లో




## వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు

- కొనసాగుతున్న సమాయక చర్యలు
- ఆనవాళ్లు లేకుండా పోయిన పలు గ్రామాలు

తిరువనంతపురం,నేటిధాత్రి:
వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువజామున జరిగిన విధ్వంసాన్ని

6 లో



## ప్రభుత్వానికి సినీ పరిశ్రమ సహకరించడం లేదా?

- గద్దర్ అవార్డులపై ఎందుకీ అలస్య స్పందన
- గద్దర్ పేరు పెట్టడం ఇష్టం లేకనేనా?
- సర్వత్రా ఇప్పుడు ఇదే చర్చ

6 లో



## కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్

- సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్
- బతుకమ్మ చీరల పేరుతో సూరత్ చీరల్లో కమిషన్
- నిఖిత్ జరీన్‌కు ఉద్యోగం అంటూ మోసం చేశారు
- సమగ్ర ప్రణాళికతో హైదరాబాద్ అభివృద్ధి
- స్కిల్ వర్సిటీ..స్పోర్ట్స్ వర్సిటీల ఏర్పాటు
- యువతను తీర్చిదిద్దేలా ప్రణాళికలు
- ముచ్చర్లను మరో నగరంగా అభివృద్ధి
- ఫార్మా విలేజీలను తీర్చిదిద్దుతాం
- చీల్చి చెండాడుతానంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌తో వచ్చా
- అసెంబ్లీలో కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ ఘాటు సమాధానం

12 లో

## నేను బాగానే చదువుకున్నా

- రెండు డిగ్రీలు చేసి ..ఉద్యోగం కూడా చేశా
- సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివాడో తెలియదు
- చదువులపై కెటిఆర్, రేవంత్ పరస్పర విమర్శలు

హైదరాబాద్,నేటిధాత్రి:
ప్రయివేటు రంగంలో ఉద్యోగాలకు 610 జీవో, ముల్కీ రూల్స్ అవసరం లేదని, అవి కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే

12 లో

## మాటల యుద్ధంతో దద్దరిల్లిన అసెంబ్లీ

- ఫిరాయింపులపై సబితతో ఫిర్యాదును ప్రస్తావించిన సీతక్క
- తనను టార్గెట్ చేస్తున్నారంటూ సబిత ఆగ్రహం
- సబిత మోసం చేసింది నిజమే అన్న సీఎం రేవత్
- కాంగ్రెస్‌ను మోసం చేసిన ఘనత మీదే అన్న భట్టి
- దళితుడు విపక్షనేత కాకుండా చేశారని ఆగ్రహం

6 లో



6 లో

## సీఎం రేవంత్ రెడ్డికి నా మీద ఎందుకింత కక్ష

సూటిగా ప్రశ్నించిన సబితా ఇంద్రారెడ్డి



## ఎన్నికలకు ముందు రజనీకాంత్.. తరవాత గజనీకాంత్

- అశోక్‌నగర్ వెళ్లి ఒక్క ఉద్యోగం అయినా వచ్చిందా అడుగుదాం
- కాంగ్రెస్ ఉద్యోగం ఇచ్చిందంటే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ప్రకటనల మేరకే ఉద్యోగాల భర్తీ
- ప్రభుత్వ తీరు అధ్వాన్నంగా ఉందని అసెంబ్లీ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజు బుదశారం ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

12 లో

## అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్

- అనిశ్చితి నుంచి అభివృద్ధి దిశగా పదేళ్ల పాలన
- అప్పులే కాదు..సంపద సృష్టించి ఇచ్చాం
- కరోనాతో కొంత ఇబ్బంది పడ్డ మాట వాస్తవం
- బట్ట కాల్చి మీద వేసేలా కాంగ్రెస్ పాలన
- ద్రవ్య వినిమయ చర్చలో కెటిఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం చూపించింది.. బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని

12 లో

## సబితక్కపై అనుచితంగా మాట్లాడలేదు




- నేనెవరి పేర్లు అసెంబ్లీలో ప్రస్తావించలే
- గతంకన్నా మిన్నగా ..ప్రజాస్వామ్యంగా సమావేశాలు
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మధ్య ఒక మినీ యుద్ధమే నడిచింది. ఈ క్రమంలో.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా కొన్ని విషయాలను పంచుకున్నారు. మోసం అనే పదానికి ప్రత్యామ్నాయం సబిత అని భట్టి చెప్పారని సీఎం తెలిపారు. సబితక్క కోసం ప్రచారానికి పోతే తన మీద కేసులయ్యాయని సీఎం గుర్తుచేసుకున్నారు. అక్కల మాటలు నమ్మి నేను మోసపోయానని కేటీఆర్‌కు చెప్పానని, వాళ్ళ పేర్లు

6 లో

## కండకావరంతో ఆడబిడ్డలను అవమానించారు



### సీఎంపై కేటీఆర్ మండిపాటు..

హైదరాబాద్,నేటిధాత్రి:
నోరు జారితే ఎవరైనా తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటారని.. కానీ కండకావరంతో ఆడబిడ్డలను అవమానించారంటూ సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు మండిపడ్డారు. అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన సీఎం రేవంత్‌పై ఆయన నిప్పులు చెరిగారు. మా మహిళా శాసనసభ్యులపై అకారణంగా సీఎం నోరుపారేసుకున్నారన్నారు. అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి నికృష్టంగా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఈ అవమానం కేవలం సబితక్కకు, సునీతక్కకు జరిగింది కాదని.. తెలంగాణ ఆడబిడ్డలు అందరి పట్ల జరిగిన అవమానమన్నారు.

మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయమన్నారు. రేవంత్ సీఎం పదవికి అన్‌ఫిట్ అన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుందని.. ఇద్దరూ మహిళా నేతలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలు అన్నారు. ప్రజల దీవెనలు కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చినవారని.. నీ లెక్క పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్ళు కారని.. ఈ విషయాన్ని సీఎం రేవంత్ గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సిగ్గు తెచ్చుకొని.. బుద్ధి తెచ్చుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ మొహం పెట్టుకుని వచ్చినవని ఉపముఖ్యమంత్రి అనడం అన్యాయమన్నారు.

ఆడబిడ్డల గురించి అంత ధైర్యంగా మాట్లాడే అధికారం నీకు ఎవరు ఇచ్చిరు భట్టి గారు అంటూ ధ్వజమెత్తారు. పదేళ్ల అధికారంలో ఉన్న ఏరోజైనా ఒక్కరోజైనా ఆడబిడ్డలను అవమానించామా? అంటూ నిలదీశారు. ముఖ్యమంత్రి ఏకవచనంతో మాట్లాడామని అని అభ్యంతరం చెప్తే వెంటనే మార్చుకున్నామని.. అది తమకు కేసీఆర్ నేర్పించిన సంస్కారమని తెలిపారు. అసెంబ్లీలో ఈరోజు మా ఆడబిడ్డలకు జరిగిన అవమానం మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానమని.. ముఖ్యమంత్రి సిగ్గు బుద్ధి జ్ఞానం తెచ్చుకొని సంస్కరించుకో అంటూ హితవు పలికారు. ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడి పారిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ అంటూ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.

## రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా

- పదేళ్ల పనుల్లో కెసిఆర్ ఉన్నారు
- ఆయన ఆనవాళ్లను చెరిపేయలేరు
- అసెంబ్లీలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,నేటిధాత్రి:
గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారు. చేరిపేయలేని, తుడిపేయలేని,

12 లో

## ఉద్యోగాలపై కేటీఆర్ విమర్శలు

- కోట కోడి కథలు చెప్పొద్దని ఎద్దేవా
- విమర్శలు తిప్పికొట్టిన మంత్రి సీతక్క

12 లో

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజూ వాడీ వేడీగానే ప్రారంభమయ్యాయి. ద్రవ్య వినిమయ బిల్లుకుపై సభలో చర్చ సందర్భంగా కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యాలపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి నెరవేరుస్తున్నామని.. ప్రజలు సంతృప్తిగా ఉన్నారని.. మేము చేయకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని..

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
01-08-2024 గురువారం

## సబ్ ఇన్స్పెక్టర్ను కలసిన ముదిరాజ్ నాయకులు


**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో బుధవారం సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ అశోక్‌ను మర్యాదపూర్వకంగా శాలువలతో పూల బొగ్గతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం స్వామి ముదిరాజ్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ముదిరాజ్ జిల్లా నాయకులు మాల రవి ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## పదవి లేకున్నా ప్రజాసేవలోనే మహేష్ యాదవ్

### మాజీ సీఎం కేసీఆర్ మాటలకు ఆకర్షడైనా మహేష్ యాదవ్





**భూపాలపల్లి, నేటిధాత్రి :**
టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామం తాజా మాజీ సర్పంచ్ ఉద్దామరి మహేశ్ యాదవ్ తన పదవి కాలం అయిపోయినాక గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడంలో ముందున్నాడు ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ శభాష్ అనిపించుకున్నాడు సర్పంచిగా పదవిలో ఉన్నప్పుడు ప్రభుత్వం పనులతో పాటు స్వచ్ఛంద సంస్థల సహాయంతో పేదల కోసం ప్రత్యేక సేవ కార్యక్రమాలు నిర్వహించేవాడు ప్రస్తుతం సోమనపల్లి సుబ్బక్కపల్లె గ్రామాల మధ్య రోడ్డు ధ్వంసం కావడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ముండ్ల పొదలు పెరిగాయి ప్రత్యేక అధికారుల పాలనలో ఎటువంటి పనులు కావడం లేదు దీంతో తాజా మాజీ సర్పంచ్ మహేష్ యాదవ్ రంగంలోకి దిగారు ప్రయాణికులు స్కూల్ పిల్లలు ఇబ్బందిని గుర్తించి పిచ్చి మొక్కలను ముండ్ల పోతలను జెసిపి సహాయంతో తొలగించడం రోడ్డుపై భారీ వర్షంతో అనేక గుంతలు ఏర్పడడం జరిగింది గుంతలలో మొరం పోయించి చదును చేయించి తనకు ప్రజాసేవపై ఉన్న మక్కువను చాటుకున్నాడు ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం మాజీ సీఎం కేసీఆర్ నీ మర్యాదగాక పూర్వకంగా కలిసినప్పుడు ప్రజాసేవ అనేది పదవుల కోసం కాదు ప్రజల మధ్యలో తరతరాలుగా నిలిచిపోయేదని మాజీ సీఎం కెసిఆర్ చెప్పిన మాటలను ఆదర్శంగా తీసుకున్నట్లు తెలిపారు బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే తమ గ్రామం నూతన గ్రామపంచాయతీగా ఏర్పడడం జరిగింది నూతన రాష్ట్రాన్ని కెసిఆర్ ఏ విధంగా అభివృద్ధి చేసి చూపారు. నూతనంగా ఏర్పడిన తమ గ్రామం పంచాయతీ కూడా అభివృద్ధి చేయాలని లక్ష్యంతో పనిచేశారని భవిష్యత్తులో కూడా పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేస్తూ తమ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మహేష్ తెలిపారు అటుగా వెళ్లే గ్రామాల వాహనదారులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## 9 సంవత్సరాల నుండి మురికి కాలువ తీయడం లేదు

**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో నవత ట్రాన్స్ పోర్ట్ ఎదురుగా వీధి 15వ వార్డులో మురికి కాలువ దాదాపు 9 సంవత్సరాల నుండి తీయడం లేదని మురికి నీరు జామై ముందరికిపోవడం లేదని కాలనీ వాసి ఇటుకూరి రంజిత్ కుమార్ శెట్టి సెల్ నెంబర్ 944 170 53 68 తెలిపారు. ఈ విషయంపై ఫోన్లో మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ కు సమాచారం ఇచ్చానని తెలిపారు . ఎలాంటి చర్యలు చేపట్టలేద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .మురికి నీరు చెట్లు కాలువ దగ్గర ఉండడంవల్ల వర్షాకాలంలో విష సర్పాలు అనగా పాములు పందికొక్కులు తొండలు , కప్పలు ఇండ్లలోకి వచ్చే అవకాశం ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . మురికి కాలువ చెట్లను శుభ్రం చేయకుంటే మున్సిపల్ అధికారులపై సోమవారం నాడు ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఇటుకూరి రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు . మున్సిపల్ చైర్మన్ వెంటనే చర్యలు తీసుకొని కాల్వజామును తొలగించి శుభ్రం చేయించాలని రంజిత్ కోరారు.



## ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చెయ్యాలి



**భద్రాచలం, నేటిధాత్రి :**
కోరుతూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం ప్రభుత్వ హాస్పటల్ ఎదుట నిరసన నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో బాల నర్సారెడ్డి,బండారు శరత్ బాబు,వైవీ రామారావు,లక్ష్మి,లీలావతి, లక్ష్మణ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ లింగన్న ఆశయాలకై పోరాడుదాం

**భద్రాచలం, నేటిధాత్రి :**
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పూణెం లింగన్న 5వ వర్ధంతి చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెంలో సభ నిర్వహించడం జరిగింది. అనంతరం న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అధ్యక్షతన జరిగిన సభ కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న విప్లవద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని వారన్నారు.కామ్రేడ్ లింగన్న కూడు గూడు నీడ లేని పేదలని ఐక్యం చేసి భూమి లేని పేదలకు భూమి పంచాడని ఎన్నో గ్రామాల నిర్మాణం చేశాడని ఆ క్రమంలోనే దోపిడిదారులు పెట్టుబడిదారులపై పోరాటం నేర్పాడని



మోసం చేస్తున్న వ్యాపారస్తులని సమన్వయంతో కూర్చోబెట్టి మాట్లాడాడని ఆయన అన్నారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి నిర్మాణం చేసి ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించాడని చంద్ర పుల్లారెడ్డి వారసత్వంతో ఆయన పోరాటం చేశాడని వారు అన్నారు. లింగన్నను పట్టుకొని పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ చిత్రహింసల గురిచేసి కాల్చి చంపారని దానికి కారణం కన్న సంపదపై కన్వేషణ కార్పొరేట్ శక్తులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యం ఒకటే ఈ బూటకపు ఎన్కౌంటర్ చేశారని వారు అన్నారు.లింగన్న ఆశయాల సాధన కోసం పోరాడాలని,అపుడే నిజమైన నివాళి అని వారు అన్నారు.అనంతరం కామ్రేడ్ లింగన్న కు సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఇర్పా సమ్మక్క మండల నాయకురాలు బుర్ర సమ్మక్క గౌరారం నాయకురాలు బుద్ధుల సమ్మక్క ఆదిలక్ష్మి సబ్కా నాగేష్ రాజు రమేష్ చర్ల దోమగూడెం ప్రజలు పి ఓ ఎల్ నాయకులు శ్యాంసుందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మతసామరస్యాన్ని కాపాడండి విద్వేషాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందచేసిన క్రైస్తవ సంఘ సభ్యులు

**మంచిర్యాల, నేటిధాత్రి:**
మత విద్వేశాలను రెచ్చగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవానీ, క్రైస్తవుల మనోభావాలను కించపరుస్తున్న యూట్యూబ్ ఛానల్స్‌ను నిలిపివేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కి ,రామగుండము పోలీస్ కమీషనర్ కి మంచిర్యాల జిల్లా పాస్టర్ల అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందించారు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా మాధ్యమాల్లో అనేకమైన మత వివాదాలు, మత విమర్శలు జరుగుతున్నాయని, ఒకరి మీద మరొకరు భయంకరంగా విమర్శలు చేసుకుంటూ, మత ఉన్మాదంగా క్రైస్తవ మతాన్ని, క్రైస్తవులను విమర్శిస్తూ, క్రైస్తవుల మనో భావాలను కించపరుస్తున్నారని, యూట్యూబ్ ఛానల్స్, ఫేస్ బుక్ అనేకమైన మీడియా మాధ్యమాల ద్వారా కించపరుస్తూ దూషిస్తూ క్రైస్తవులను భయాందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



క్రైస్తవ మత విశ్వాసాలను శివ శక్తి ఛానల్, ధర్మరక్షణ ఇంకా కొన్ని మాధ్యమాల ద్వారా బైబిల్ ను విమర్శిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మతాల మధ్య విభేదాలను రెచ్చ గొట్టే విధంగా మాట్లాడుతూ గొడవలు చేయాలని కుట్రలు చేస్తూ భయా%శీ%దోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, ఇటువంటి వారి నుండి రక్షణ కల్పించి తగు న్యాయం చేయాలని, ఎవరి మతాన్ని, గ్రంధాలను మరొకరు విమర్శించకుండా ఒకవేల అదే విధంగా చేస్తే ఆ ఛానల్స్ ను నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పాస్టర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ శ్యామ్యూల్, ఉపాధ్యక్షులు కే ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఏసుదాస్, మండల ఇంచార్జి రాజేష్, టీపీఎఫ్టీ ప్రెసిడెంట్ మ్యాతువ్ ఎం జార్జ్, జనరల్ సెక్రటరీ బి జోషి, కో ఆప్షన్ నెంబర్ అనీల్ కుమార్, నాయకులు ముత్తినేని రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 9న హలో మాల ఛలో ఢిల్లీ

### అల్లాడి పౌల్ రాజ్ పిలుపు



**భద్రాచలం, నేటిధాత్రి :**
స్థానిక ఏఎస్ఆర్ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం పుట్ట రవి అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ.... ఢిల్లీ లోని జంతర్ మంతర్ లో ఆగస్ట్ 9న జరిగే మాలల మహాధర్నాన్ని జయప్రదం చేయాలని అన్నారు. మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు మాల మేధావులు, మాల ఉద్యోగులు,మాల విద్యార్థులు, మాల యువకులు, మాల మహిళలు ఐక్యత తో ఢిల్లీ కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, బట్ట రాఘవులు,సామెల్,నాని బాబు, శ్యామ్,రాజు, కృష్ణ, శ్రీను, సందీప్,హరీష్ ఏసు, తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆస్పత్రి సూపర్డెంట్ పై ఫిర్యాదు

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రి సూపర్డెంట్ వైద్యులపై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు ఫిర్యాదు చేశారు ఆస్పత్రికి వచ్చే పేదలకు సకాలంలో వైద్యం అందించడం లేదని చికిత్సలు సక్రమంగా జరగడం లేదని ఆరోపించారు పలువురురోగులకు ఇక్కడి వైద్యులు పరకాల లోని ఓ



ప్రైవేటు ఆసుపత్రికి పంపిస్తున్నారు అని పేర్కొన్నారు ఈ వ్యవహారంపై విచారణ చేపట్టి వంద పడకల ఆస్పత్రి సూపర్డెంట్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో బాటసారులకు ప్రాణహాని

**భద్రాచలం, నేటిధాత్రి :**
ఇచ్చలవిడిగా రోడ్లపైన, వారపు సంతలో పశువులను వదిలేయడంతో బాటసారులకు ప్రాణహాని జరిగే ప్రమాదాలు కనిపిస్తున్నాయి. నిన్న భద్రాచలం మంగళవారం సంతలో గ్రామపంచాయతీ అధికారులు పశువులను కట్టడి చేయకపోవడం వల్ల అవి కూరగాయలు కొనుక్కునేందుకు వచ్చిన అలవాల రేవతి అనే మహిళపై రెండు పశువులు తోపులాడుకుంటూ తన మీదపడడంతో వెడమ కాలు ఇరగడం జరిగింది అదే సంతలో అనేక సందర్భాల్లో పశువుల వలన అనేక రకాల ఇబ్బందులు పడ్డ సందర్భాలు కూడా ఉన్నారు. గ్రామపంచాయతీ అధికారులు ఇప్పుడైనా స్పందించి వారపు సంతలో ఉన్న, రోడ్లపై తిరుగుతున్న పశువులను గోరక్షణ శాలకు పంపించాలి మరియు ప్రమాదాల కారణమవుతున్న పశువుల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతున్నాము.



## కర్గిల్ వీర రాజా రెడ్డి 22 వ వర్ధంతి

### నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, నేటిధాత్రి :**
కార్గిల్ వార్‌లో వీర మరణం పొందిన కెప్టెన్ ఆర్. వీర రాజ రెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా హబ్సిగుడ స్ట్రీట్ నంబర్ 8 వద్ద గల ఆయన విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు. దేశానికి సేవ చేసే క్రమంలో వీర మరణం పొందిన కెప్టెన్ రాజ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి భారాస పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మా రెడ్డి, కంచర్ల సోమిరెడ్డి హబ్సిగూడ భారాస మాజీ జనరల్ సెక్రటరి ,లక్ష్మి నారాయణ ఉప్పల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ,కైలాశ్ పతి గౌడ్ మాజీ కౌన్సిలర్ ,వీరేందర్,శ్యామ్ ,రాజమోహన్ రెడ్డి ,నాని కుటుంబ సభ్యులు మురళి దర్ సుచిత్ర రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారిని సత్కరించిన జిల్లా ఎస్పీ

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీరమణ పొందిన డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ (డిఏఆర్) నందు 36 సంవత్సరములు విధులు నిర్వహించి ఈరోజు పదవీ విరమణ చేసిన బి.మోహన్, ఏఆర్ ఎస్ఐని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ రోజుతో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీరమణ పొందడం జరిగింది. క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన మోహన్ ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల



ప్రతిఫలాలను త్వరాగ అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారిని కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్ బీ, డిఎస్పీ రమణా రెడ్డి, ఎఓ శ్రీమతి రుక్మిణి బాయి,రాంరెడ్డి, ఎస్పీ సీసీ, శ్రీను ఆర్ఐ అడ్మిన్, కృష్ణయ్య ఆర్ ఐ,వెల్ఫేర్ పాల్గొన్నారు.

## గీతాంజలి మోడల్ స్కూల్ బోనాల వేడుకలు

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం రుద్రారం గ్రామంలోని గీతాంజలి మోడల్ స్కూల్‌లో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పోతురాజు వేషాలు, విద్యార్థినులు అమ్మవారి వేషాలతో అమ్మ వారికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించినారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల



తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో వాహపక్ష శక్తులు ఐక్యం పోరాడాలి



### ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.

**నర్సంపేట, నేటిధాత్రి :**
సామాజిక తరగతులకు జనాభా కనుగుణంగా నిధులు నియామకాలు చట్టసభల్లో వాటా దక్కేలా వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా పోరాడాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి సమావేశం మంద రవి అధ్యక్షతన నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడుతూ పాలక పార్టీలు అనేక ఆశాజనకమైన హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక దళిత,గిరిజన, బిసి, మైనార్టీ ప్రజలను జనాభా కనుగుణంగా సంక్షేమ పథకాలను చట్టసభలలో వాటాను అందించకుండా మోసం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జనగణన చేపట్టి జనాభా కనుగుణంగా బీసీ రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక సంస్థల్లో చట్టసభల్లో బీసీలకు తగిన వాటా కేటాయించకుండా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ అణిచి వేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు అని పేర్కొన్నారు. ఉత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్న సామాజిక తరగతులను గుర్తించకుండా కేవలం కష్ట జీవులుగా బానిసలుగా చూస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో దళితులు గిరిజనులు మైనార్టీలు వెనుకబడిన తరగతుల ప్రజలకు అండగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా సామాజిక వామపక్ష కమ్యూనిస్టు శక్తులు ఐక్యంగా ఉద్యమాలను నిర్మించి దోపిడి అణిచివేతలను అరికట్టే విధంగా పాలక పార్టీలపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వనం సుధాకర్, గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి, నర్ర ప్రతాప్, కుసుంభ బాబురావు, నాగెల్లి కొమురయ్య, కన్నం వెంకన్న, వంగల రాగసుధ, కనకం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన సీపీ

### ఫిర్యాదు చేసిన బాధితులకు వెంటనే స్పందించాలి

**జైపూర్, నేటిధాత్రి:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ సబ్ డివిజన్ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బందితో మాట్లాడి డయల్ 100 కాల్స్‌కి స్పందించి, వారు సంఘటన స్థలంకి చేరుకొన్న టైం వివరాలు ట్యాబ్‌లో చెక్ చేయడం జరిగింది. నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో



అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని మరియు బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకోవడం జరిగింది. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్ (హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్)లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడిలు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్‌ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్‌లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ మోహన్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్ ఉన్నారు.

## టీఎస్ టీటీఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు స్వాగతం

### ఆళ్లపల్లి మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్



**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ఇల్లందు మండలంలో పని చేస్తున్న లావుడియా రాందాస్ నాయక్ ఆళ్లపల్లి మండలానికి చెందిన ఎంపీపీఎస్ బోడైకుంత పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఏంగా పదోన్నతి పై వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న టీఎస్ టీటీఎఫ్ ఆళ్లపల్లి మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్, రాందాస్ నాయక్ కు ఘన స్వాగతం పలికారు. మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్ మాట్లాడుతూ ఆళ్లపల్లి మండలానికి మీ సేవలు చాలా అవసరమని, కాబట్టి మిమ్మల్ని పదోన్నతి రూపంలో మా మండలానికి అధికారులు పంపించారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మర్కోడ్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బాబూలాల్, ఎస్సిఆర్పి కవిందర్, పాతూరు హెడ్మాస్టర్ అశోక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

## ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం, మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో విఐపిలు పాల్గొన్నారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.

# ద్రవ్య వినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

- సభలో గందరగోళం మధ్యనే బిల్లు పాస్
- అనంతరం సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీ ద్రవ్యవినిమియ బిల్లుకు ఆమోదం తెలిపింది. వాదాపవాదాలు, చర్చలు, ఉప చర్చల అనంతరం సభ బిల్లను ఆమోదించింది. తొలుత బిల్లను డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టగా, కెటిఆర్ దీనిపై చర్చ ప్రారంభించారు. తదనంతరం చర్చ పక్కదోవ పట్టి ఉపచర్చలకు దారితీసింది. ఓ దశలో సభలో గందరగోళం ఏర్పడింది. బిఆర్ఎస్ సభ్యులు వెల్‌లో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో సభ ఆర్డర్‌లో తేవడానికి స్పీకర్ చేసిన యత్నాలు ఫలించలేదు. ఈ క్రమంలో భట్టి బిల్లను ఆమోదించాల్సిందిగా కోరాగా సభ ఆమోదించిన తరవాత శాసనసభ గురువారం నాటికి వాయిదా పడింది. ద్రవ్య వినిమయ బిల్లుకు ఆవెూదం తెలిపిన అనంతరం గురువారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. బుధవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగా, ద్రవ్య వినిమయ బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చ ప్రారంభించారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను మరోసారి గుర్తు చేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ ప్రసంగం కొనసాగింది. ఇక కేటీఆర్ ప్రసంగానికి అధికార పార్టీకి చెందిన సభ్యులు పలువురు ఘాటుగా సమాదానం ఇచ్చారు. ఇక సభలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారంటూ సబిత సీఎం రేవంత్‌ను నిలదీశారు. ఇక సీఎం మాటలకు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా వంతపాడారు. గందరగోళ పరిస్థితుల నడుమ సభను పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. మళ్లీ తిరిగి సభ మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ప్రారంభమైంది. సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుపట్టారు. స్పీకర్ వినిపించుకోకుండా అధికార సభ్యుడు గడ్డం వివేక్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంలోకి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. సబితకు మైక్ ఇచ్చేందుకు సుముఖంగా లేని ప్రభుత్వం.. చివరకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించుకుంది. అనంతరం సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# సీఎం రేవంత్‌తో మంత్రాలయ పీఠాధిపతి భేటీ



**హైదరాబాద్,నేటిధాత్రి:**
మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామిజీ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసారు. ఆగష్టు 20,21,22న మంత్రాలయంలో జరిగే రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలకు ముఖ్యమంత్రిని పీఠాధిపతి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. స్వామితో పాటు ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, చిట్టెం పర్ణికా రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డిలు సిఎంను కలిశారు. ఈ సందర్భంగా సిఎం పీఠాధిపతిని సన్మానించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి నా మీద ఎందుకింత కక్ష

## సూటిగా ప్రశ్నించిన సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
వెనకాల ఉండే అక్కలు.. ఇక్కడ ఉండి చెప్పి చెప్పి ఇక్కడ ముంచి అక్కడ తేలారు. ఆ అక్కల మాటలు వింటే.. జూబ్లీ బస్టాండ్లో కూర్చోవాల్సి వస్తది అని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో మాట్లాడారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. సీఎం ఏ పార్టీలో నుంచి వచ్చారు..? ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి మారారు.? వీటిన్నింటిపై తప్పకుండా చర్చ పెడుతాం. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి నా ఇంటి మీద వాలితే కాల్చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నారు. మరి ఎంత మంది ఉన్నారు.. ఎంత మందిని కాల్చేస్తారు. ఎందుకు చేర్చుకున్నారు..? ఇప్పుడేమో సీఎం ఎంజాయ్ చేస్తున్నారు అని సబితా ఇంద్రారెడ్డి నిప్పులు చెరిగారు.
గుండె మీద చేయి వేసుకుని చెప్పాలి సీఎం. ఆ రోజు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పుడు ఒక అక్కగా రేవంత్‌ను ఆశీర్వదించాను. బాబు నువ్వు గొప్పగా ఎదుగుతావు.. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతావు అని చెప్పి పార్టీలోకి ఆహ్వానించాను. ఇప్పుడు నా మీద ఎందుకు కక్ష తీర్చుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకు నన్ను టార్గెట్ చేశారు. నీ వెనుకాల కూర్చున్న అక్కలను నమ్మకోవద్దు మోసం చేస్తరు అని సీఎం అన్నారు. ఏం మోసం చేసినం అధ్యక్షా..? ఏం ముంచినం అధ్యక్షా..? ఈయనను ముంచామా అధ్యక్షా..? ఈయనను బతిమాలిడి పార్టీలోకి రావాలని, భవిష్యత్‌లో ఈ పార్టీకి ఆశా కిరణం అవుతావు అని ఆహ్వానించాను. రేవంత్‌ను గుండె మీద చేయి వేసుకోమని చెప్పమను. ఏం మోసం చేశాను.. ఎన్నికల సమయంలో కూడా అదే మాట్లాడారు. ఎందుకు టార్గెట్ చేస్తున్నారు. ఎందుకు అవమానిస్తున్నావ్.. నాపై చేసిన వ్యాఖ్యలను రేవంత్ విత్ డ్రా చేసుకోవాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి మాటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు వంత పాడారు. సభా నాయకుడు సబిత పేరు పెట్టి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ఎవరి గురించి మాట్లాడలేదు, ఒక సూచన, సలహా ఇచ్చారు అంతే అని శ్రీధర్ బాబు అన్నారు.

# జీఎస్టీ వాతలపై గళం విప్పిన గడ్కరీ

- జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై 18శాతం జీఎస్టీయా?
- ఇది వ్యక్తి కష్టం, ఆరోగ్యాలపై పన్ను విధించడమే
- వెంటనే దృష్టి సారించాలంటూ నిర్మలా సీతారామన్‌కు లేఖ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
జిఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా..తొలిసారిగా అధికార పక్షంలోనూ చర్చ మొదలయ్యింది. ఈ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తొలిసారి పెదవి విప్పారు. ఇవేమి వాతలంటూ ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లిస్తున్న జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను జిఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. లైఫ్, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జిఎస్టిని తగ్గించాలని ఆ లేఖలో కోరారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధించడం అంటే.. ఒక వ్యక్తి కష్టం, అనారోగ్యం పై పన్ను విధించినట్లేనని తెలిపారు. అదే విధంగా వైద్య బీమా ప్రీమియం రంగంపై 18 శాతం జిఎస్టి తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందన్నారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జీఎస్టీ చెల్లించడం సీనియర్ సిటిజన్లకు పెద్ద సవాలుతో కూడుకున్నదని తెలిపారు. ఈ అంశంపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ తనకు మెమోరాండం సమర్పించిందని లేఖలో పేర్కొన్నారు. కాగా... ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని పునపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌కు గతంలో పలు మార్లు అభ్యర్థనలు వచ్చాయి. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సామాజిక భద్రతకు కొలమానంగా ఈ పాలసీలను కొనుగోలు చేసేలా ప్రజలను ప్రోత్సహించడంలో మీరు చేసే తగ్గింపు సహాయపడుతుందని నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం తెలిపింది. పెరిగిన పన్నుల రీత్యా గత 5 సంవత్సరాలలో ఆరోగ్య బీమా ప్రీమియం దాదాపు రెండింతలు పెరిగిందని.. దీంతో పాలసీలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. కొంతమంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకున్నా మళ్లీ రెన్యువల్ చేసుకోవడం లేదని.. రెన్యువల్ చేసుకున్న వారు 65 నుంచి 75 శాతం వరకే ఉంటుందని పేర్కొంది. బీమా ప్రీమియంలను తరచుగా పెంచడం, ఎక్కువ జీఎస్టీ రేటు కారణంగా చాలా మంది పాలసీదారులు ప్రీమియం చెల్లించలేకపోతున్నారని సంఘం పేర్కొంది.

# మాటల యుద్ధంతో దద్దరిల్లిన అసెంబ్లీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధంతో ద్దరిల్లింది. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో రాజకీయాలుఎ చోటు చేసుకున్నాయి. మొదట.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులుగా సుమారు గంటకుపైగానే సభ నడవగా ఆ తర్వాత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావన వచ్చింది. సభలో పార్టీ మార్పులపై వాడి వేడిగా చర్చ నడుస్తుండగా పెద్ద రచ్చే అయ్యింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు. మంత్రి సీతక్క భారాసపై ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని భారాస నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆ ఫిర్యాదు పత్రాన్ని కాంగ్రెస్‌లో గెలిచి భారాసలోకి వచ్చిన సబితా ఇంద్రారెడ్డితో ఇప్పించారని ఎద్దేవా చేశారు. భారాస వాళ్లు రాజీనామా చేయించి ఎమ్మెల్యేలను చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. ఈక్రమంలో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు తనను టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డిని.. ఓ అక్కగా కాంగ్రెస్‌లోకి సంతోషంగా ఆహ్వానించినట్లు గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి నాపై ఎందుకు కక్ష?. ఆరోజు పార్టీలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ఆశాకిరణం అవుతావని చెప్పాను. సీఎం అవుతావని కూడా చెప్పాను. మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను అని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సబితక్క నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మాట వాస్తవం. వ్యక్తిగతంగా జరిగిన సంభాషణ సభలో చెప్పారు. సబిత సభలో ప్రస్తావించారు కాబట్టే.. అప్పుడు జరిగిన పరిణామాలు సభలో చెప్పాలి. 2019లో మల్కాజిగిరిలో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే అండగా ఉంటానని సబితక్క మాట ఇచ్చారు. కాంగ్రెస్ నన్ను అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే ఆమె భారాసలో చేరారు. అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి భారాసలో చేరి మంత్రి పదవి తీసుకున్నారు. తమ్ముడిగా నన్ను మోసం చేశారు కాబట్టే ఆమెను నమ్మవద్దని కేటీఆర్‌కు చెప్పా. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత నాదే అని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. నేను చెప్పింది నిజమో.. కాదో.. సబితక్క గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని రేవంత్ చెప్పారు. ఈ క్రమంలో కేటీఆర్ వెనకాల ఉన్న అక్కల మాట వినొద్దని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం తెలిపారు. వెల్ లోకి దూసుకొచ్చి ఆందోళన చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి వచ్చారని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిని తమ్ముడిగా పార్టీలోకి ఆహ్వానించానన్నారు. సీఎం రేవంత్ పదే పదే ఎందుకు టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే స్పీకర్ కలుగజేసుకుని సభా నాయకుడిని అగౌరవ పరుస్తున్నారని సబితకు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్‌లో సబితా అనుభవించిన పదవులు మొత్తం అన్నీ ప్రస్తావించారు. '2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకి మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు. ఓ దళితుడికి ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసేందుకు సబిత పార్టీ పదవి వెల్లారు. పార్టీలు మారి, ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది గాక ఇప్పుడు ఏదో మాట్లాడుతున్నారు. అసలు సబిత ఎందుకు బాధపడుతున్నారో అర్థం కావడం లేదు' అని భట్టీ ప్రశ్నలు, అంతకుమించి విమర్శల వర్షం కురిపించారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఒకింత ఆగ్రహానికి లోనయ్యారు. 'కేటీఆర్ గారు రెచ్చగొట్టడమే మన పనా..?' అంటూ కోపంగా స్పీకర్ మాట్లాడారు. చర్చ పక్కదోవ పట్టడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు.

# సబితక్కపై అనుచితంగా మాట్లాడలేదు

## మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మధ్య ఒక మినీ యుద్ధమే నడిచింది. ఈ క్రమంలో.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా కొన్ని విషయాలను పంచుకున్నారు. మోసం అనే పదానికి ప్రత్యామ్నాయం సబిత అని భట్టి చెప్పారని సీఎం తెలిపారు. సబితక్క కోసం ప్రచారానికి పోతే తన మీద కేసులయ్యాయని సీఎం గుర్తుచేసుకున్నారు. అక్కల మాటలు నమ్మి నేను మోసపోయానని కేటీఆర్‌కు చెప్పానని, వాళ్ళ పేర్లు చెప్పలేదుగా అని అన్నారు. తనను కాంగ్రెస్‌లోకి రమ్మని చెప్పిన సబిత అక్క తనకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ మారిందని, తాను మాట్లాడిన దాంట్లో అన్ పార్లమెంట్ భాష లేదని, తాము అసెంబ్లీని డెమోక్రటిక్‌గా నడుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇంకా చాలా విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. ఆ విషయాలు ఆయన
సభలో చాలా టైం ఇచ్చినా... అవకాశం ఇవ్వలేదు అంటున్నారు.. సబితక్కకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చాము.. అక్క వ్యక్తిగతంగా మాట్లాడినందుకే, నేను మిగతాది పూర్తి చేసిన.. కేసీఆర్, హరీష్ ఎందుకు దుమ్మాకొట్టారు... సబితక్క ఇంత ఆవేదన చెందితే కేసీఆర్, హరీష్ రావులు సభలోకి రావాలిగా, మాట్లాడాలిగా.... కేటీఆర్, హరీష్ రావులు మేమే చాలు అన్నప్పుడు, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్‌ను తీసేయ్యండి.. అసెంబ్లీలో ఇంత చర్చ ఉమ్మడి రాష్ట్రంలో కూడా జరగలేదు... నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉన్నాను.. కానీ ఇప్పుడు నడుస్తున్న అసెంబ్లీ డెమొక్రసీగా నడుస్తోంది..
కేంద్ర ప్రభుత్వ బడ్జెకు అనుబంధంగా రాష్ట్ర బడ్జెట్ ఉంటుంది.. సభలో సస్పెన్షన్ ఉండొద్దన్నదే మా
ఆలోచన.. అవసరాన్ని బట్టి ఎమ్మెల్యేల సభ్యత్వం కూడా రద్దు కావొచ్చు.. గతంలో కోమటి రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలు రద్దు చేశారు. దేనికైనా సమయం సందర్భాన్ని బట్టి ఉంటుంది.. మేము ఇంకా మార్షల్స్‌ను కూడా వాడటం లేదు.. ఈ మధ్యలో నాతో కలిసి 10 నుంచి 12 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీ తాగారు.. కలవడం, టీ తాగడం అనేది రాజకీయాలకు సంబంధం లేదు.. పొత్తులో ఎంతో మంది సీట్లు కోల్పోయారు.. అందులో భాగంగానే సబితక్క కొడుకుకు టికెట్ రాకపోవచ్చు..అని అన్నారు.

# సీఎం రేవంత్ నోటికొచ్చింది మాట్లాడుతున్నడు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ముఖ్యమంత్రి రేవంత్ నోటికొచ్చింది మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు అనంతరం సభ రేపటికి వాయిదాపడింది. అనంతరం సీఎం వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు సభలాబీ నుంచి మీడియా పాయింట్ వరకు నిరసన వ్యక్తం చేశారు. ఆ తర్వాత మీడియా పాయింట్ వద్ద సబితా ఇంద్రారెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభలో తన పేరును ప్రస్తావించి.. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని.. దొంగల్లా పారిపోయారంటూ మండిపడ్డారు. సభలో సభ్యులను అవమానిస్తున్నారని.. ఏం మొహం పెట్టుకొని వచ్చారంటారా?.. పార్టీ మారానని అడిగి హక్కు మీకెక్కడిదంటూ నిలదీశారు. తాను పార్టీ మారలేదని.. గెంటివేశారన్నారు. దేశంలో చాలామంది పార్టీలు మారుతారన్నారు.
రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదని.. అక్కలను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండ్ అవుతుందనినారు. మీ వెనకున్న అక్కలే మిమ్మల్ని ముంచారని సీఎం అన్నారని.. మిమ్మల్ని కూడా ముంచుతారని కేటీఆర్‌తో సీఎం అన్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నోటికి ఏదొస్తే మాట్లాడుతున్నారన్నారు. సోనియా మొదలు సబిత వరకు అందరిపై సీఎం ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని.. మహిళలపై సీఎంకు గౌరవం లేదు.. ఏం మాట్లాడాలో కూడా తెలియదన్నారు. రేవంత్ కాంగ్రెస్‌లోకి రాకముందే ఆ పార్టీకి వేం సేవలందించామన్నారు. నేను, సునీత పార్టీకి మోసం చేశామని రేవంత్ మాట్లాడారన్నారు. రేవంత్‌ను కాంగ్రెస్‌లోకి రావాలని కోరడమే నేను చేసిన తప్పు అన్నారు. ఆడబిడ్డలు, క్షేమం కోరుకుంటారు.. నమ్మిచన వారికి ప్రాణం ఇస్తారని.. ఈ రోజు జరిగిన అవమానం సునీత, సబితకు మాత్రమే కాదన్నారు. సభలో జరిగిన దానిపై ప్రతి ఇంట్లోని ఆడపిల్లలు ఆలోచిస్తున్నారని.. సీఎం రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం

### సభలో సబితను అవమానించారు : సునీతా లక్ష్మారెడ్డి

ఆ రోజు నిండుసభలో ద్రౌపదిని అవమానించారని.. ఈ రోజు సభలో సబితను అవమానించారని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం మాటలు మహిళలను గాయపరుస్తున్నాయని.. చేసిన తప్పునకు సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రాష్ట్ర మహిళలను అగౌరవపరిచేలా మాట్లాడారని.. మాకు మాట్లాడే అవకాశం కల్పిస్తారనుకున్నామని.. సభలో మాకు మైక్ ఇవ్వకుండా మా గొంతులు నొక్కేశారన్నారు. పార్టీ మారారని అంటున్నవాళ్లు ఏ పార్టీ నుంచి వచ్చారో ఆలోచించుకోవాలని హితవు పలికారు. తనను, సబిత, డీకే అరుణను పార్టీ నుంచి పంపించింది మీరు కాదా? అంటూ నిలదీశారు. కాంగ్రెస్‌లో మహిళలకు గౌరవం లేదని.. కాంగ్రెస్ పార్టీని మేం చేశామని సీతక్క అంటుందని.. సీతక్క ఏ పార్టీ నుంచి వచ్చిందంటూ సునీతా లక్ష్మారెడ్డి ప్రశ్నించారు.

# వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు



**తిరువనంతపురం,నేటిధాత్రి:**
వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువజామున జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకొని వణికిపోతున్నారు. కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 163 మంది చనిపోయినట్లు కేరళ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉదయం తెలిపింది. మరో 91 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 191 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, నూల్‌పుజా గ్రామాల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ చరియలు విరిగిపడి గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. మరోవైపు ఈ గ్రామాల్లోని టీ, కాఫీ తోటల్లో పనిచేసే 600 మంది వలస కూలీల ఆచూకీ దొరకడం లేదని సమాచారం. సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్థులంతా నిద్రలో ఉండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండ ప్రాంతం విధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. బురద మట్టిలో కూరుకుపోయిన గ్రామస్థులు ఆ మట్టిలోనే కలిసిపోయారు. తొలుత
మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంత మంది బాధితులను సమీపంలోని చూరాల్‌మలలోని వెల్లారిమల పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. మంగళవారం తెల్లవారు జామున 4.10 గంటలకు ఈ పాఠశాల సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కూరుకుపోయాయి. అనేక వాహనాలు అందులో ఇరుక్కుపోయాయి. చూరాల్‌మల గ్రామంలోని కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. మండక్కైలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలపై సుదర్శన్ అనే డ్రైవర్ తన అనుభవాలను వివరించారు. మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటలకు మెలకువ వచ్చింది. ఎప్పుడూ వినని నీటి ప్రవాహన శబ్దాలు వినిపించాయి. వెంటనే లేచాను. కరెంటు లేదు. చుట్టూ చీకటి అలుముకుంది. ఇన్వర్టర్ కూడా పని చేయడం లేదు. ఇంట్లో ఉన్న పరిస్థితి చూస్తే అది నీటిలో కొట్టుకు పోయిందని అర్థమైంది. ఇంటి బయట ఉండాల్సిన నా జీపు తలుపులు పగలగొట్టుకొని ఇంట్లోకి వచ్చేసింది. ఇంట్లో ఉన్న చాలా వస్తువులు పూర్తిగా నీట మునిగిపోయి ఉన్నాయి. రెండు అడుగులు కూడా వేయడానికి లేని పరిస్థితి ఉంది. ఏదోలా బయటకు వచ్చి చూస్తే మొత్తం మట్టి దిబ్బలే కనిపించాయని అన్నారు.
వాయనాడ్‌లోని చూరల్‌మలలో ఉంటున్న సుదర్శన్ డ్రైవర్‌గా వర్క్ చేస్తున్నాడు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల గురించి పొరుగు వారితో మాట్లాడుతూ ఏం జరుగుతుందో అని భయపడ్డారు. అనుకున్నట్టే ఆ రాత్రి భయానక వాతావరణం వాళ్లకు అనుభవంలోకి వచ్చింది. మొదట ముండక్కై పట్టణాన్ని కొండచరియలు ముంచేశాయి. తర్వాత చూరల్‌మల గ్రామాన్ని కమ్మేశాయి. సుదర్శన్ భయపడింది వాళ్ల అమ్మ భవానీ కోసం. ఆమె క్యాన్సర్ రోగి. తన ఇంట్లో మరికాసేపు ఉంటే కచ్చితంగా తామూ ముగనిగిపోతామని గ్రహించి సుదర్శన తన తల్లిని తీసుకొని అతి కష్టమ్మీద టెర్రస్‌పైకి వెళ్లాడు. 'ఆ క్షణంలో మా అమ్మను రక్షించుకోవాలనే ఆలోచన ఒక్కటే నా బుర్రలో తిరుగుతోంది. ఎక్కడి వెళ్లాలో కూడా తెలియలేదు. మేడపై నుంచి ఆ భయానక దృశ్యాలు చూస్తూ వణికిపోయారు సుదర్శన్, వాళ్ల అమ్మ. సాయం చేసేందుకు కూడా వాళ్లకు ఎవరూ కనిపించలేదు. సాయం కోసం ఎదురు చూడటం.. వరద వస్తే కొట్టుకుపోవడంతో తప్ప వేరే దారి వాళ్లకు లేదు. 'చూరల్‌మల నది మా ఇంటి వెనుక 400 మీటర్ల దూరంలో ప్రవహిస్తుంది. మా ఇంటి చుట్టూ నదీ ప్రవాహమే కనిపించింద. ఇరుగు పొరుగు ఇళ్లు నీటిలో కొట్టుకు పోతున్నాయి. అప్పుడు మా అమ్మతో ఒకటే చెప్పాను. 'ఈ ప్రపంచంలో మనకు నూకలు చెల్లాయని... తర్వాత మన ఇల్లే కొట్టుకుపోవచ్చని అన్నాను.'అని సుదర్శన గుర్తు చేసుకున్నాడు. చుట్టుపక్కల ఇళ్లు కొట్టుకుపోతున్నా.. సుదర్శన ఇల్లు మాత్రం ప్రకృతి విధ్వంసాన్ని తట్టుకొని నిలబడింది. మొత్తం మూడుసార్లు కొండచరియలు విరిగిపడినా వాళ్లు సురక్షితంగా బయటపడ్డారు. వారికి సమీపంలో ఉంటే ఓ కుటుంబంలోని 11 మంది సభ్యులు కనిపించకుండా పోయారు. తను ప్రమాదంలో ఉంటున్న సుదర్శన కొందరిని రక్షించగలిగాడు. సాయం చేయాలని కేకలు వేసిన వారి ఇంటిపైకి నిచ్చెనతో వెళ్లి వారిని తన ఇంటి డాబాపైకి తీసుకొచ్చాడు. ఇలా 20 మందిని రక్షించాడు. సుదర్శన ఇంటితోపాటు జీవనోపాధి అయిన జీపు కూడా పోయింది. ఇప్పుడు లైఫ్‌ను మొదటి నుంచి స్టార్ట్ చేయాలని సుదర్శన్ అంటున్నాడు.

# ప్రభుత్వానికి సినీ పరిశ్రమ సహకరించడం లేదా?

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సినీపరిశ్రమ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పెద్దగా పట్టించుకో వడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ప్రకటించినా పెద్దగ ఆస్పందన రాలేదు. మరోమారు దీనిపై ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేరుగానే చెప్పాను. నంది అవార్డులకు బదులుగా గద్దర్ అవార్డులు ఇస్తామని చెప్పినా పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమ వైపు నుంచి ఎలాంటి ముందడుగు పడలేదని.. కనీసం సంప్రదించలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే చిరంజీవి స్పందించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఫిలిం చాంబర్‌ను అప్రమత్తం చేశారు. నేడో రేపో ఇండస్ట్రీ బృందం ప్రభుత్వ పెద్దల్ని కలవొచ్చు. కానీ అసలు సమస్య అది కాదని.. రేవంత్ సినీ ఇండస్ట్రీ నుంచి మరింత సహకారం కోరుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. సిఎంను కలసి మాట్లఅఆడుతామన నిర్మాత తమ్మారెడడ్డి భరద్వాజ కూడా తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొంత మంది సినీ ప్రముఖులు కలిశారు. అవన్నీ వ్యక్తిగత భేటీలు. ఇండస్ట్రీ తరపున ఎవరూ ప్రత్యేకంగా ప్రతినిధి బృందంగా కలవలేదు. సహకారం కోరలేదు. గత ప్రభుత్వంతో ఇండస్ట్రీ పెద్దలు ఎంతో సఖ్యతగా ఉండేవారు. అయిన దానికి కాని దానికి సపోర్టుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసేవారు. ఉదాహరణకు.. మొక్కలు నాటే కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం పిలుపునిస్తే.. సినీ ప్రముఖులంతా మొక్కలు నాటి వాటిని సోషల్ మీడియాలో పెట్టేవారు. గొప్ప కార్యక్రమం చేపట్టారని అభినందించేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం పిలుపునిచ్చినా స్పందన కానరావడం లేదు. కొద్ది రోజుల క్రితం.. సినిమా ప్రారంభానికి ముందో తర్వాతో.. డ్రగ్స్ కు వ్యతిరేకంగా సందేశం ఉండాలని రేవంత్ ప్రకటించారు. దీనిపై ఒకరిద్దరు తప్ప పెద్దగా ఎవరూ స్పందించలేదు. సిద్దార్థ్ ఇంకా వ్యతిరేకంగా స్పందించారు. తమకు ఉన్న బాధ్యత గురించి ఆయన చెప్పాలా అన్నట్లుగా మాట్లాడారు. తర్వాత క్షమాపణలు చెప్పారు కానీ..అప్పటికే నెగెటివ్ గా వెళ్లిపోయింది. ఇండస్ట్రీ మొత్తం ఈ అంశంపై ఓ తీర్మానం చేసి.. సీఎం నిర్ణయం ద్వారా... సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తామని సమైక్యంగా చెప్పలేకపోయారు. ఇది కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసహనానికి గురి చేసి ఉంటుందని అంటున్నారు. సినిమా ఇండస్ట్రీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోంది. భారీ సినిమాలు వస్తే ఎక్స్ ట్రా షోలు, టిక్కెట్ రేట్ల పెంపకం వంటి విషయాల్లో వారు అడినట్లుగానే ఉత్తర్వులు ఇస్తున్నారు. కనీసం తిప్పించుకోవడం లేదు కూడా. ఈ మాత్రం సహకారం అందే ప్రభుత్వం పట్ల ఇండస్ట్రీ నిర్లక్ష్యంగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇస్తామన్నారు. ఈ అవార్డులపై ఇండస్ట్రీ ఆసక్తి చూపించలేదు. బహుశా పేరు కారణం కావొచ్చన్న వాదన ఉంది. కానీ గద్దర్ అవార్డులు అనేది గొప్పగా లేవని.. ఓ అవార్డుకు ఆ పేరు పెట్టి మిగతా మొత్తానికి నంది లేదా.. మరో ఉన్నతమైన పేరు పెట్టాలన్న ఆలోచనను యినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉందన్న అభిప్రాయం ఉంది. అయితే అదే విషయం చర్చించవచ్చు. కానీ అలాంటిదేమీ లేదు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సినీ ఇండస్ట్రీ .. ఏపీ ప్రభుత్వంలోనే ఎక్కువ సఖ్యతగా ఉంది. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ పెద్దలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమా వాళ్లు ఇప్పటికీ ఏపీ ప్రభుత్వానికే రిపోర్టు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ తర్వాత కొన్ని ఘటనలు జరిగాయి. డ్రగ్స్ కేసులు.. కొన్ని చెరువుల ఆక్రమణలు.. రోడ్ల వెడల్పు వంటి అభివృద్ధి పనులు ఇలా వరుస పెట్టి జరగడంతో సీన్ మారిపోయింది. అంతా బీఆర్ఎస్ పెద్దలకు దగ్గరయ్యారు. అప్పట్నుంచి బీఆర్ఎస్ కు సపోర్టుగా ఉంటూనే వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ సహకరిస్తున్నా.. అంతగా సహకారం చూపించడం లేదు. కానీ రేవంత్ కూడా గతంలో ప్రభుత్వంపై చూపించినంత ప్రేమ తన ప్రభుతవంపై చూపించాలని కోరుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది.

# అరుదైన ఘనత సాధించిన తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ

ప్రతిష్టాత్మక ఫారెస్ట్ స్టీవార్డ్ కౌన్సిల్ సర్టిఫికెట్ పురస్కారం



**మంచిర్యాల, నేటిధాత్రి:**
తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ, (టి.జి.ఎఫ్.డి.సి) కాగజ్ నగర్ డివిజన్ కు ప్రతిష్టాత్మకమైన ఫారెస్ట్ స్టీవార్డ్ కౌన్సిల్ (ఎఫ్.ఎస్.సి) సర్టిఫికెట్ ను ప్రకటించారు. ఈ డివిజన్ పరిధిలోని మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్ నగర్ రేంజ్ లలోని నీలగిరి ప్లాంటేషన్ లలో చేపడుతున్న అన్ని రకాల పనుల్లో సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు అందిస్తున్న క్రమంలో నెదర్లండ్స్ దేశానికి చెందిన కంట్రోలర్ యూనియన్ సర్టిఫికేషన్ సంస్థ వారు ఈ సర్టిఫికెట్ ప్రకటించారు. దేశ, విదేశాల్లో ఉన్న కలప ఆధారిత సంస్థల్లో చేపడుతున్న పనులను పరిశీలించి ఈ ఎఫ్.ఎస్.సి సర్టిఫికెట్ ప్రకటిస్తారు. దీంతో తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ, కాగజ్ నగర్ డివిజన్ లోని నీలగిరి ప్లాంటేషన్ లలో కలపకు ధర పెరగడం తో పాటు అంతర్జాతీయ మార్కెట్ లో డిమాండ్ పెరగనుంది. ఈ సందర్భంగా టి.జి.ఎఫ్.డి. సి చైర్మన్ పొదెం వీరయ్య, వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి,కాగజ్ నగర్ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి మరియు ఇతర అధికారులందరికీ మంచిర్యాల,కాగజ్ నగర్, బెల్లంపల్లి రేంజ్ ల ప్లాంటేషన్ మేనేజర్ లు గోగు సురేష్ కుమార్, లక్ష్మణ్, సునీత లు ధన్యవాదములు తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎమ్.డి చంద్రశేఖర్ రెడ్డి ఈ ఎఫ్.ఎస్.సి సర్టిఫికెట్ అందుకున్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని నవోదయా కాలనీలో నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని



సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, ఫారూఖ్, రాజిరెడ్డి, లక్ష్మణ కుమార్, శ్రీనివాస్ రావు, నాగేశ్వరరావు, రమేష్.వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణిస్తే చట్ట విరుద్ధమే

**రామకృష్ణాపూర్, నేటిదాత్రి:**
రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దెరాగడి రాజీవ్ రహదారి పై తిమ్మాపూర్ సమీపంలో రాంగ్ రూట్లో ప్రయాణించే ప్రయాణికులకు రామకృష్ణాపూర్ పట్టణ రెండో ఎస్ఐ నూనె శ్రీనివాస్ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాంగ్ రూట్లో ప్రయాణించడం వలన ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎలాంటి ఇన్సూరెన్సులు వర్తించవని ప్రయాణికులకు అవగాహన కల్పించారు. రాంగ్ రూట్లో ప్రయాణించినప్పుడు ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నట్లు వారికి వివరించారు. ట్రాఫిక్ రూల్స్, పోలీసు వారు సూచనలు పాటించాలని కోరారు. వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణిస్తే చట్ట విరుద్ధమే అవుతుందని, ప్రాణానికి సైతం ముప్పు వాటిల్లుతుందని వాహనదారులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు.

ఆర్కే పి పట్టణ రెండో ఎస్ఐ నూనె శ్రీనివాస్



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్....

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుదవారం వారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో పరిశుభ్రత కార్యక్రమాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజ్ మాట్లాడుతూ గుంతల లో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి





కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించారు.

జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం ఇన్చార్జి ఎంపీడీవో కృష్ణవేణి, అగ్రికల్చర్ ఏ ఓ శ్వేతకుమారి, మాజీ ఎంపిటిసి రూప్లా నాయక్ , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి సంపూర్ణ సహకారం

➤భారత్ వికాస్ పరిషత్ ప్రతి నిధుల వెల్లడి.. ➤లక్ష్మీ పల్లి విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల వితరణ.



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి, పేద విద్యార్థుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందించనున్నట్లు భారత్ వికాస్ పరిషత్ (బి వి పి) ప్రతినిధులు వెల్లడించారు. పంచాయితీ రాజ్ శాఖ కు చెందిన విశ్రాంత చీఫ్ ఇంజనీర్ జి.విజయ్ కుమార్ సహకారంతో భారత్ వికాస్ పరిషత్ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజు మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన వంద మంది విద్యార్థులకు ఉచితంగా స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం అశ్విని చంద్రశేఖర్, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర సలహా దారులు జి.పాండు రంగం, పాలమూరు శాఖ అధ్యక్షులు భూషణ్ పాండే, కార్యదర్శి పుట్టి రమేష్ చందర్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. భారతీయ సాంస్కృతిక , సాంప్రదాయాల పరి రక్షణతో పాటు సమాజ సేవ యే లక్ష్యంగా భారత్ వికాస్ పనిచేస్తుందని అన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూత నిస్తూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమావత్తు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, బి వి పి లాంటి సంస్థలు ,దాతలు అందిస్తున్న చేయూతను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

## పాఠశాలకు మాజీ సర్పంచ్ విరాళం..

లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రగతికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ రాందేవ్ రెడ్డి రూ: 5000/ వేల రూ పాయలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం అశ్విని చంద్రశేఖర్ కు చెక్కును అందజేశారు. పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ సేవలు అమోఘమని కొనియాడారు. లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల కు గతంలో గ్రంథాలయ పుస్తకాలు, ప్రస్తుతం విద్యార్థులందరికీ స్టీల్ ప్లేట్లు వితరణ గా అందజేయడం అభినంద నీయమని అన్నారు. పాఠశాల అభి వృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తున్న బి వి పి ప్రతి నిధులతో పాటు మాజీ సర్పంచులు రాందేవ్ రెడ్డి,కృష్ణా రెడ్డి, విశ్వేశ్వరచారిలను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు యతిరాజ చారి, రాంచందర్, చంద్రుడు,వెంకటేశ్వర గుప్త, శంకరయ్య, ఉన్నత పాఠశాల హెచ్ ఎం కె కె శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వాకిటి అరుణ , ఉపాధ్యాయులు విజయ లక్ష్మీ,వెంక ట్రాములు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ ఛాంపియన్షిప్లో మండేపల్లి యువకుడు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామానికి చెందిన హృతిక్ గౌడ్ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో మండపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఛాంపియన్షిప్గా నిలిచారు వాకో ఇండియా నేషనల్ కిక్ బాక్సింగ్ గోవాలో జరిగిన కిక్ బాక్సింగ్ స్పోర్ట్స్ అసోసియేషన్ మహారాష్ట్ర తరపున రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామానికి చెందిన మెరుపుల హృతిక్ గౌడ్ నేషనల్ ఛాంపియన్ గా గెలుపొందాడు వాకో ఇండియా బాక్సింగ్ ఫెడరేషన్ సంతోష్ కే అగర్వాల్ జనరల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ టు అందజేశారు నేషనల్ పోటీలలో గెలుపొందిన హృతిక్ కి మండపల్లి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు ఆశావహులు..

➤సర్పంచ్ పదవికి పోటాపోటీగా ఆశావహులు ప్రయత్నాలు.
➤ఎంత ఖర్చుయినా భరిస్తూ పోటీలో నిలిచి గెలుస్తామంటు ధీమా వ్యక్తం చేస్తున్నారు

**గొల్లపల్లి, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరిగి గత కొన్ని నెలలు గడిచిపోయిన గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఎన్నికల వేడి తగ్గలేదు. కానీ జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల వ్యాప్తంగా ఎన్నికల వాతావరణం ఊపందుకున్నది. ఎక్కడికక్కడ స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ సందడి నెలకొన్నది. రేపోమాపో ఎన్నికలు జరుగబోతున్నాయా అనేలా పరిస్థితులు ప్రతిబింబిస్తున్నాయి. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి పార్టీలకు మద్దతు లభిస్తుంటుంది. కానీ ఎన్నికల ప్రక్రియ తెరమీదకు రాకముందే మండల వ్యాప్తంగా గ్రామాల్లో బరిలో ఉండే వారి మద్దతు కోసం గ్రామంలో నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఆశావహులు విస్తృత సమావేశాలు జరుపుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో నువ్వా.? నేనా.? అనే పోటీ నెలకొంది. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ప్రజలు సైతం సానుభూతి వ్యక్తం చేస్తూ గెలిపిస్తామంటూ హామీలు ఇస్తున్నారు. పార్టీల నాయకులు పోటాపోటీగా అగ్రనేతలను కలిసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నాయకుల మద్దతు కోసం ఆశావహులు ఎవరికివారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం విశేషంగా శ్రమించిన నాయకులు పోటీకి ఆసక్తి చూపుతున్నారు. గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల కోసం తమకు అనుకూలంగా మద్దతుగా నిలిచే వారిని ఓ చోట చేర్చి సన్నహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశాభావులందరూ ఇప్పటి నుంచే ఓటర్లను దగ్గర చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అందుకోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నాయకులు ఓటర్ల మంచి చెడు తో పాటు శుభకార్యాలకు నగదు రూపంలో బహుమతులు అందించి దగ్గరగా చేసుకుంటున్నారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన పోటీ చేసి గెలుపొందడమే లక్ష్యంగా ఓటర్లను మచ్చిక




చేసుకుంటున్నారు. గ్రామ పెద్దలు, యువకులు, యువజన సంఘాల సభ్యుల మద్దతు కూడగడుతూ తమ వైపు తిప్పుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తూ సన్నాహక సమావేశాలతో మమేకమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీలో నిలిచేందుకు తహతహలాడుతున్న సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లో మందు పార్టీలు ఏర్పాటు చేస్తున్నారు. యువకులు, యువజన, కుల సంఘాల సభ్యులను ప్రలోభ పరిచేందుకు మందు పార్టీలను ఎరవేస్తున్నారు. మద్యం ప్రియులు సైతం అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ నిత్యం ముక్క, సుక్కతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రాకన్నాముందే ఆశావహులు ఇప్పటినుంచే తామంటే తాము బరిలో నిలుస్తున్నామంటూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటాపోటీగా ఆశావహులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎంత ఖర్చయినా భరిస్తూ పోటీలో నిలిచి గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచి తీరుతామని ప్రణాళికలను సైతం రూపొందించుకుంటున్నారు. అందులో భాగంగా గ్రామ ప్రజలను దగ్గరగా చేసుకునేందుకు మాటామంతీ కలుపుతున్నారు. ఈసారైనా గెలిపించాలంటూ వేడుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాలేదు. రిజర్వేషన్లు కూడా ఖరారు కాలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలకు పది సంవత్సరాలు ఓకే రిజర్వేషన్ ఉండే విధంగా చట్ట సభల ద్వారా జీవో జారీ చేసింది. ఆ జీవో జారీ అయిన అనంతరం ఒక్కసారి మాత్రమే ఎన్నికలు జరిగాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలుకావడంతో అధికారం చేపట్టలేకపోయింది. దీంతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వం చేసిన జీవోను అనుసరించి గత రిజర్వేషన్ల ను కొనసాగిస్తుందా.? లేదా.? అనే అంశంపై గ్రామాల్లో ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల నాయకులతోపాటు, రిజర్వేషన్లు మారుతాయని ఆశతో ఇతర కేటగిరీలకు చెందిన నాయకులు కూడా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కానీ ఇప్పుడు ఎన్నికలు జరుగుతాయా.? జరిగితే అదే రిజర్వేషన్ కొనసాగుతుందా..? లేదా..? అనే విషయం మాత్రం ఎదురు చూడక తప్పదు. ఇప్పటి నుంచే గ్రామపంచాయతీ ఎన్నికల సందడి గ్రామాల్లో నెలకొంది.

# సమాజం నుండి డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టండి

➤సాహితీ ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్
➤ మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట, నేటిధాత్రి :**
తెలంగాణ సమాజాన్ని మరియు యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారి (మాదకద్రవ్యాల) నుండి విముక్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పానకి మా వంతుగా సేవ చేస్తామని ముందుకు వచ్చిందే ప్రముఖ సామాజిక సంస్థ సాహితి ఫౌండేషన్ అన్నారు. ఇందులో బాగంగా మత్తు పదార్థాల వ్యతిరేక, ఆరోగ్య అవగాహన మరియు పునరావాసం పేరుతో చేపడుతున్న కార్యక్రమాన్ని అధికారికంగా పోస్టర్ ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో ఈ రోజు ఉదయం వారి ప్రభుత్వ కార్యాలయాలలో ఆవిష్కరించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో డ్రగ్స్ ను కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తామని, దీనిలో ఎంతటి వారున్న వదిలి పెట్టమని అన్నారు. సాహితి ఫౌండేషన్ ప్రముఖ సామాజిక సంస్థ ఇంతటి మంచి మరియు అతి పెద్ద సమస్యను తరమివేయడానికి ముందుకు రావడం చాలా సంతోషకరమైన అంశం అని, వీరికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. మరొక మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సాహితి ఫౌండేషన్ గత 10 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలు చేసిందని, మహిళా సాధికారత విషయంలో గాని, యువతకు స్కిల్ లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం లో గాని.. ఇలా చాలా బాగా చేసిందన్నారు. ఇప్పుడున్న సామాజిక పరిస్థితుల్లో ప్రధాన సమస్య ఈ డ్రగ్స్ మహమ్మారి, దీనిపై మా వంతుగా పోరాడుతామని ముందుకు రావడం చాలా అభినందనీయం, వీరికి ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ మార్క సంతోష్ కుమార్, సంస్థ సభ్యులు శ్రీకాంతాచారి మరియు మారుతి పాల్గొన్నారు.



# కలెక్టర్ ను కలిసిన గ్రీన్ ఫీల్డ్ భూ బాధితులు

**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామ రైతులు బుధవారం రోజున కలెక్టర్ ను కలిసిన భూభాధిత రైతులు నవాబుపేట గ్రామం లో నుండి పోతున్న గ్రీన్ ఫీల్డ్లో భూమి కోల్పోతున్న రైతులు కసి రెడ్డి రత్నాకరరెడ్డి,బిల్ల సత్యనారాయణ రెడ్డి,చెక్క నర్సయ్యలు కలెక్టర్ను కలిసి భూమికి ఎకరా కోటి రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



# కేపీహెచ్బి కాలనీలోని ఫిష్ మార్కెట్ను సందర్శించిన ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ బుధవారం రోజు కూకట్పల్లి కేపీహెచ్ బి కాలనీ పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్ పక్కన చైతన్య ఫుడ్ కోర్ట్ సమీపంలోని ఫిష్ మార్కెట్ను సందర్శించారు. కార్పొరేషన్ చైర్మన్ ఫిష్ మార్కెట్ లోపల తిరుగుతూ అడిగి తెలుసుకోవడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ బయట వారు కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసింది దీన్ని ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వ ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారికి శిక్షపడేలా చేస్తామని అక్కడ ఉన్న వారితో మాట్లా డినారు వారం రోజుల్లో న్యాయ బద్ధమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు టీపీ సీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కూక ట్పల్లి మాజీ అధ్య క్షులు శేరి సతీష్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సంజీవ రావు,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ కృష్ణ రాజ్ పుత్ మేకల మేక ల్,దిండి అరవింద్ రెడ్డి,రేష్మ, సంధ్యారా ణి,రజిత,గంధం రాజు, శివ చౌదరి, మల్లీ, రాజు ముదిరాజు, లుంగీ రాజు, కిట్టు, వనజ, యమునా, మనీ, ఫ ణింద్ర కుమార్, సుందరి, తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన ఎమ్సీపీఎఫ్ పాస్టర్స్



**మంథని, నేటిధాత్రి :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎంసిపిఎఫ్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుదర్శన్ పాస్టర్ శుభ.కర్ పాస్టర్ నవీన్ నవీన్ కుమార్ సంఘ పెద్దలు రణవీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా ఆశ్రయ ఫౌండేషన్..

మాజీ ఉప సర్పంచ్ లు రఘు,లక్ష్మయ్య, హమీద్, రియాజ్..

**మహబూబ్నగర్ జిల్లా, నేటిధాత్రి :**
జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలం లోని వివిద గ్రామాలలో పేద విద్యార్థులకు బూట్లు, బ్యాగ్స్,. మ్యాట్స్ ఆశ్రయ ఫౌండేషన్ వారు పంపిణీ చేశారని యన్మన్ గండ్ల గ్రామ నాయకులు అన్నారు.. మంగళవారం నవాబుపేట మండలంలోనీ యన్మన్ గండ్ల గ్రామంలో 152 మంది విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్స్, అందజేశారని ఈ సందర్బంగా పౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ గోపినాథ్, కే.రాజవర్ధన్ లు అన్నారు.. పాలమూరు జిల్లాలో పౌండేషన్ సామాజిక సేవలు ప్రతి గ్రామానికి విస్తరిస్తుందని అన్నారు. పేద విద్యార్థులు క్రమ శిక్షణ తో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమం లో కార్యదర్శి సుష్మ,ఎచ్ డా, శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరికంటి రాములు, మృత్యుంజయ, మాణికుమార్, విజయ్ కుమార్ గౌడ్, సీఆర్ పీ జనార్దన్, నాయకులు శేఖర్,వెంకటయ్య, తదితరులు పాల్గన్నారు.



# ఆర్కే-5 గని అధికారులకు సన్మానం



**శ్రీరాంపూర్, (మంచిర్యాల) నేఇధాత్రి:**
మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్కే-5 గనికి ఆల్ ఇండియా మైండ్స్ సేఫ్టీ అవార్డు -2024 వచ్చినందుకు ఎస్సీఎంకేఎస్ - బిఎంఎస్ యూనియన్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పిట్ కార్యదర్శి గోనే రామకృష్ణ ఆధ్వర్యంలో గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్, సేఫ్టీ ఆఫీసర్ శివయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి, ఏరియా సెక్రటరీ కట్ట ఈశ్వర చారి, సెంట్రల్ సెక్రటరీ రాగం రాజేందర్, జీడి ప్రభాకర్ కోశాధికారి, గూడ శ్రీకాంత్ ఆఫీస్ ఇంచార్జ్, దొంతుల రాజేందర్ ప్రసాద్, డివిజన్ సభ్యులు మంద కమలాకర్, మేకల స్వామి, మైన్ ఫిట్ కమిటీ మెంబర్స్ పగిడి శ్రీకాంత్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పోతురాజు, రాజేందర్, ఆసరి విజయ్, మంచాల రమేష్, కాశవేణ సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు మళ్ళీ నిరాశే



**న్యూ ఢిల్లీ, నేటిధాత్రి :**
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బుధవారం మరోసారి నిరాశ ఎదురైంది. ఈ స్కామ్‌కు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణ లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ,అరెస్ట్ చేసిన కేసులో కవిత జ్యుడిషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు మరోసారి పొడిగించింది. ఆగస్ట్ 13 వరకు జ్యూడిషి యల్ రిమాండ్ పొడిగిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎమ్మెల్సీ కవితను ఈ ఏడాది మార్చి 16న ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఈడీ కేసులో ఇవాల్టితో కవిత జ్యుడిషియల్ రిమాండ్ ముగియడంతో అధికారులు వర్చువల్‌గా ఆమెను న్యాయస్థానంలో హాజరు పర్చారు. కేసు విచారణ కీలక దశలో ఉన్నదని.. ఈ సమయంలో కవిత కస్టడీని పొడగించాలని ఈడీ తరుఫు లాయర్లు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈడీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం కవితకు మరో 14 రోజుల జ్యుడిషి యల్ రిమాండ్ విధించింది.

# "మహిళా శక్తి" కి బీమాతో..ధీమా

## మొగుళ్ళపల్లి ఏపిఎం రవి వర్మ



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న ఒరవడితో..సాహసోపేతమైన నిర్ణయాలతో..రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తున్నారని..అందులో భాగంగానే హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా మార్చి 12న నిర్వహించిన "మహిళా శక్తి" డిక్లరేషన్ మహాసభలో నూతనంగా ప్రవేశపెట్టిన బీమా పథకంతో స్వయం సహాయక మహిళా సభ్యురాళ్ల కుటుంబాలకు ధీమా కలిగించడం జరుగుతుందని మొగుళ్ళపల్లి ఏపిఎం రవివర్మ తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని 64 లక్షల స్వయం సహాయక సభ్యులకు లోన్ బీమాగా రూ. 2 లక్షలు, ప్రమాద బీమాగా రూ.10 లక్షలు వర్తించే విధంగా ఇన్సూరెన్స్ పాలసీని రూపొందించినట్లు ఆయన తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తరఫున మహిళా స్వయం సహాయక గ్రూప్ సభ్యురాలికి ఒక్కంటికి ప్రమాద బీమా ప్రీమియం రూ.150 చొప్పున రూ.96.53 కోట్లు, మరియు లోన్ బీమా ప్రీమియం రూ.78 చొప్పున రూ.50.41 కోట్ల రూపాయలను బీమాను అమలు పరిచే ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లించిందన్నారు. నాటి నుండి అనగా మార్చి 14 నుంచి సంవత్సర కాలం పాటుగా..బ్యాంకు రుణం పొంది..రెగ్యులర్ రీపేమెంట్ చేస్తున్న 60 సంవత్సరాల లోపు స్వయం సహాయక సభ్యురాళ్లకు ఈ భీమా వర్తిస్తుందని తెలిపారు. బీమా పాలసీ వలన అకాల మరణాలు సంభవించినప్పటికి మహిళా సంఘాలు కుంటు పడకుండా..వారికి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు. ఈ పథకాన్ని ప్రారంభించి..మహిళలకు వెన్నుదన్నుగా నిలిచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు



**(నేటిధాత్రి), కథలాపూర్ :**
కథలాపూర్ మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై జి నవీన్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతారహితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని ఎక్కువ శాతం మద్యం సేవించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని అలాగే మైనర్ పిల్లలకి మోటార్ సైకిల్ ఇవ్వకూడదని ఎవరైనా హెల్మెట్ ధరించక వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుని ఫైన్లు వేస్తామని ఎస్సై నవీన్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ని కూడా వదలని సైబర్ నేరగాళ్లు



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
దేశంలో సైబర్ నేరగాళ్ల దోపిడి హద్దు అదుపు లేకుండా పోతుంది. దీనిలో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగిం చుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ సత్య శారదా మీటింగ్ లో ఉన్నారని అర్జెంట్ గా డబ్బులు కావాలంటూ o94784977145 శ్రీలంక నంబర్ నుంచి మెసేజ్ పంపిన సైబర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ సత్య శారదా తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వ కండని కలెక్టర్ సూచించారు. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/టేకుమట్ల, నేటిధాత్రి :**
వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి ఆసుపత్రిలో అందిస్తున్న సేవల గురించి వివరించడం జరిగినది, ఈ సేవలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి. డా. మధురిమ, హెచ్ఇఓ జమలుద్దీన్, హెచ్.వి విజయ, ఫార్మసిస్ట్ రమేష్, విద్యాసాగర్, హెల్త్ అసిస్టెంట్ కె.వి.కృష్ణారెడ్డి, సతీష్, డిఇఓ బొజ్జపల్లి రమేష్, స్టాఫ్ నర్స్ చిత్ర, కాంచన, కృష్ణ స్వామి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబితమ్మను అసెంబ్లీలో దూషించడం సరికాదు


➤మాజీ మంత్రి సబితమ్మను అసెంబ్లీలో దూషించడం సరికాదు
➤బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద అశోక్



**వనపర్తి, నేటిధాత్రి :**
రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రి సబితమ్మను మహిళ అని గౌరవించకుండా సీఎం డిప్యూటీ సీఎం దూషించడం సరికాదని బీ ఆర్ ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద అశోక్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు . మహిళా అని గౌరవించకుండా అసెంబ్లీలో చర్చకు సంబంధం లేకుండా వ్యక్తిగత కక్షతో అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ పాల్ అవుతుందని అనడం ముఖ్యమంత్రికి తగదని తెలిపారు.మహిళలందరినీ ముఖ్యమంత్రి కించపరిచినట్లు అవుతుందని ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇటువంటి మాటలు మాట్లాడడం తగదని ఆమె విమర్శించారు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మహిళపై లైంగిక దాడి జరు గిన నల్గొండ జిల్లాలో దివ్యాంగ మహిళపై దాడి జరిగిన చర్యలు తీసుకోకుండా మహిళలను అవమానపర చడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మాజీ మంత్రి సబితమ్మకు క్షమాపణ చెప్పాలని బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు నందిమల్ల శారద అశోక్ డిమాండ్ చేశారు.

# మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## గర్భిణీ తో సహా శిశువు మృతి



**మెదక్ జిల్లా, నేటిధాత్రి :**
మెదక్ జిల్లా మనోహరా బాద్ మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఈ ఏడు నెలల గర్భవతి తో పాటు ఆమె కడుపులో ఉన్న శిశువు రోడ్డు పై పడి చనిపోయింది..ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మిరుదొడ్డి మండలా నికి చెందిన భార్యాభర్తలు మనోహరాబాద్ నుండి దండుపల్లి కి బైక్ పై వెళుతున్న తరుణంలో జాతీయ రహదారి రోడ్డు క్రాస్ చేస్తుండగా... తూప్రాన్ నుండి అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టడంతో భార్యాభర్తలు వెళ్తున్న బైకు కింద పడిపోయింది. మహిళ గర్భవతి కావడంతో మహిళ మృతిచెందగా ఆమె కడుపు లో ఉన్న ఏడు నెలల శిశువు కడుపు నుండి బయటకు వచ్చి రోడ్డుపై పడిపోయింది. ఈ దారుణ సంఘటన చూసిన వారు కంటతడి పెట్టారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# యునైటెడ్ ఫోరంఫర్ ఆర్.టి.ఐ నియోజకవర్గ కన్వీనర్‌గా రావుల రాజేశం



**జమ్మికుంట, నేటిధాత్రి :**
ప్రముఖ కవి రచయిత సామాజికవేత్త రావుల రాజేశం యునైటెడ్ ఫోరం హుజూరాబాద్ నియోజకవర్గం కన్వీనర్‌గా నియమించారు ఇల్లంద కుంట మండల కేంద్రానికి చెందిన రావుల రాజేశం సమాచార చట్టం(రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్) భారతీయుడి రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని యునైటెడ్ ఫోరంఫర్ ఆర్.టి.ఐ కాంపెయిన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు గూడూరి స్వామి రెడ్డి (లోక్ సత్తా)ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి అన్నారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ కాంపెయిన్ తెలంగాణ కన్వీనర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ కమిటీ ఎన్నికలు మంగళవారం రోజు జరిగాయి జమ్మికుంట చాణక్య డిగ్రీ కళాశాలలో జరిగిన ఈసమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రావుల రాజేశం ను,జమ్మికుంట మండల కన్వీనర్ పోరండ్ల శ్రీనివాస్,కోకన్వీనర్ చందా మహేందర్ ను,ఇల్లందకుంట మండల కన్వీనర్ మూల శ్రీనివాస్ ను నియమించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు గూడూరి స్వామి రెడ్డి (లోక్ సత్తా)ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి నియామక పత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు కమిటి సభ్యులు ఎలకంటి రమణాచారి, నరిగే రవీందర్,ఎం.డి రఫీ,గూడూరి జనార్ధన్ రెడ్డి.

# కేసీఆర్ రికార్డును బ్రేక్ చేసిన సీఎం రేవంత్ సర్కార్‌కు అభినందనలు



**మొగులపల్లి, నేటిధాత్రి:**
రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలను ఒకే రోజు 17 గంటలకు పైగా సుదీర్ఘంగా నిర్వహించి సరికొత్త రికార్డును సృష్టించిన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాజుల మల్లయ్య గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 12 గంటల పాటు సభను నడిపి రికార్డుకు ఎక్కిందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ ఆ రికార్డును బద్దలు కొట్టి చరిత్రకెక్కిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల, ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో సభను సమర్ధవంతంగా నిర్వహించిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి..మంత్రివర్గ బృందానికి..శాసనసభ్యుల బృందానికి అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# తల్లిపాలు.. బిడ్డకు మేలు..

## జనగామ జిల్లా సంక్షేమ అధికారి జట్టి జయంతి.




**జనగాం/దేవరుప్పుల, నేటిధాత్రి :**
ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ సావిత్రి ఆధ్వర్యంలో బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జట్టి జయంతి పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి బిడ్డ క్షేమం కోసం తల్లిపాలు బిడ్డకు పట్టించడం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని, వ్యాధి నిరోధక శక్తిని పెంచి జబ్బులు రాకుండా కాపాడుకోగలమని తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని తల్లులకు సూచించారు. ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత శక్తి కో-ఆర్డినేటర్ శారద మాట్లాడుతూ పిఓసిఎస్ఓ ఆక్ట్ జెండర్ ఈక్వాలిటీ బేటి బచావో బేటి పడావో హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసిన వ్యవసాయ విస్తీరణ అధికారి



**వర్ధన్నపేట , నేటిధాత్రి :**
వర్ధన్నపేట మండలం కట్ర్యాల వ్యవసాయ క్లస్టర్ విస్తరణ అధికారి శరత్ రుణ మాఫీ పై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఉదాహరణకు లక్ష లేదా లక్షన్నర లోపే నాకు రుణం ఉంది కానీ నాకు ఇంకా మాఫీ కాలేదు ఎందుకు? రుణమాఫీ కుటుంబ ప్రాతిపదికన వర్తిస్తుంది. మీ కుటుంబానికి మొత్తం ప్రస్తుతం లక్షన్నర లోపు ఉంటే మాఫీ అవుతుంది. మా కుటుంబం అందరి పేరు మీద ప్రస్తుతం లక్షన్నర లోపే వుంది..అయిన మాఫీ కాలేదు...? ఎందుకు..? మీకు రేషన్ కార్డు లేకుండవచ్చు. రేషన్ కార్డు లేని వారి వద్దకు త్వరలో అధికారులం వచ్చి గ్రామపంచాయతీలో గ్రామ కమిటీ ద్వారా కుటుంబ నిర్ధారణ చేశాక రుణమాఫీ అవుతుంది. ఈ ప్రాసెస్ మొత్తం కొద్ది సమయం పడుతుంది. మీ గ్రామానికి వచ్చే ముందు ప్రతి ఒక్కరికి ఇన్ఫర్మేషన్ ఇస్తాము. ప్రస్తుతము రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు మాత్రమే మాఫీ అయింది .రేషన్ కార్డు లేని వారికి ఎంక్వైరీ అయ్యాక మాఫీ అవుతుంది. అంతవరకు కాదు రేషన్ కార్డు ఉంది. మా ఇంట్లో అందరి పేరు మీద అన్ని బ్యాంకులలో కలిసి ప్రస్తుతము లక్షన్నర లోపే ఉంది... అయినా మాకు ఇంకా మాఫీ కాలేదు ఎందుకు / లక్ష నుండి లక్షన్నర డబ్బులు మంగళవారం రోజున విడుదలయ్యాయి కాబట్టి మీ లోన్ అకౌంట్‌లోకి జమ కావడానికి రెండు రోజుల సమయం పడుతుంది. రేషన్ కార్డు ఉంది. మా కుటుంబంలో అందరి పేరు మీద లక్షలోపే ఉంది. అయినా మాకు రుణమాఫీ కాలేదు ఎందుకు? ఆధార్ అనుసంధానం సమస్య వల్ల కాలేకపోవచ్చు. మీ ఆధార్ కార్డు,మీ లోన్ అకౌంట్ స్టేట్మెంట్, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్ లతో రైతు వేదికను వెంటనే సంప్రదించాలి. మా కుటుంబంలో అందరం 2018 కన్నా ముందు లోన్ తీసుకున్నాము. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేస్తున్నాము. అయినా మాకు రుణమాఫీ కాలేదు.కారణం? మీరు రుణ ఖాతా తెరచిన తేదీ అంటే డేటాఫ్ శాంక్షన్ పరిగణలోనికి తీసుకుంటారు. 2018 డిసెంబర్ 12వ తారీకు కంటే ముందు మీరు రుణం తీసుకుంటే మీకు రుణమాఫీ వర్తించదు.మా ఇంట్లో నేనొక్కడినే ఉన్నాను. పిల్లలు సెపరేట్ అయ్యారు. నాకు రేషన్ కార్డు లేదు. నాకు లక్షలు మాత్రమే లోన్ ఉంది. ఇంకా నాకు రుణమాఫీ కాలేదు ఎందుకు...?- మీరు ఒక్కరే అని మీరు చెప్పితే సరిపోదు. త్వరలో అధికారులు అందరం గ్రామాలలోకి వస్తాము. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ కుటుంబ నిర్ధారణ చేస్తుంది. కుటుంబ నిర్ధారణ చేసిన తర్వాతనే మీకు రుణమాఫీ అవుతుంది. అప్పటి వరకు మీకు లక్షలోపు రుణమున్న ఇప్పుడే రుణమాఫీ కాదు. మా కుటుంబంలో అందరి పేరు మీద మూడు లక్షల రుణం ఉంది. ఎంత రుణమాఫీ అవుతుంది.? కుటుంబానికి రెండు లక్షలు రుణమాఫీ అవుతుంది. రైతులందరికీ రుణమాఫీ మీద ఎప్పటికప్పుడు మీ సంశయాలను నివృత్తి చేస్తాము. రైతులు ఆందోళన చెందకుండా ఉండాలని అన్నారు.

# కోనో కార్పస్, ఏడాకుల చెట్లను తొలగించాలని కమిషనర్‌కు వినతి



**కరీంనగర్/హుజూరాబాద్, నేటిధాత్రి :**
హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలో గతంలో నాటిన కోనో కార్పస్ మరియు ఏడాకుల చెట్ల వల్ల వచ్చే దుష్ఫలితాలను నివారించుటకై పట్టణ పరిధిలో ఉన్న ఈ చెట్లను తక్షణమే తొలగించాలని విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు జీకే రైతు మిత్ర సమన్వయ సమితిల ఆధ్వర్యంలో హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించే శ్వాస కోస వ్యాధులను కలిగించే, భూగర్భ జలాలను అధికంగా తీసుకుని, పర్యావరణానికి కీడు చేసే కోనో కార్పస్ మరియు ఏడాకుల చెట్లను తక్షణమే తొలగించి ప్రజలను అనారోగ్యంల నుంచి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు జీకే రైతు మిత్ర సమన్వయ సమితి సాగి వీరభద్రరావు, చందుపట్ల జనార్ధన్, గూడూరి స్వామిరెడ్డి, బత్తుల మనోజ్, పసుల స్వామి, కోటోజు జ్యోతిరాణి, బంద సంపత్ రెడ్డి, కొన్ని రాజిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై అవగాహన సదస్సు

**మహబూబాబాద్, నేటిధాత్రి :**
మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆదేశానుసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, గూడూరు నందు షీ.టీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గూడూరు సిఐ బాబురావు, సైబర్ క్రైమ్ సిఐ వెంకటేశ్వర్లు, షీ.టీం ఎస్ఐ సునంద అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు షీ టీం ఎస్సై సునంద, గూడూరు సీఐ బాబురావు గ, సైబర్ సీఐ వెంకటేశ్వర్లు షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సాయి బాబా, వారి యొక్క అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది రమేష్, భరోసా లీగల్ అడ్వైసర్ సాహిత్య, మహబూబాబాద్ జిల్లా కళాజాత బృంద సభ్యులు రాజు, తిరుపతి, గూడూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బిక్షు నాయక్ మరియు కానిస్టేబుల్స్ అమ్రూ, మహేష్ పాల్గొనడం జరిగింది.

# ఏఎన్ఎం సుమలతకు మాతృవియోగం

## -మృతదేహానికి ఘనంగా నివాళులర్పిస్తున్న కుమ్మరి సారయ్య



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
చిట్యాల సివిల్ ఆస్పత్రిలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న సుమలత తల్లి అంతడుపుల రాధ మంగళవారం రాత్రి హన్మకొండలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందింది. కాగా మృతదేహాన్ని తన గ్రామమైన మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి గ్రామానికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని తన సన్నిహితుల ద్వారా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరి సారయ్య బుధవారం మృతదేహాన్ని సందర్శించి..మృతదేహానికి పూలమాలవేసి..ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జై శంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# దేశ్‌ముఖ్‌లను భూస్వాములను తరిమిన పోరాటవీరుడు కాసం కృష్ణమూర్తి


➤కాసం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సభను విజయవంతం చేద్దామని పిలుపు..
➤సిపిఐ (ఎం ) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్.



**జనగాం/దేవరుప్పుల, నేటిధాత్రి:**
భూస్వాములు, దేశ్‌ముఖ్‌లను గ్రామాల్లో పెత్తందారి తనంపై ఎదురు తిరిగి వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన వీరోచితపోరాట యోధుడు ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసం కృష్ణమూర్తి అని నేడు ఆయన 18వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ (ఎం) పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశముఖ్‌ల విలాసాలకు అయ్యే ఖర్చు జనం నుండి బలవంతంగా వసూలు చేసేవారని, అదిచూసిన కాసం కృష్ణమూర్తి ఫ్యూడల్ రాచరిక పాలనకు, కులవివకతకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించి దళాలుగా ఏర్పాడి ఈ ప్రాంత భూస్వాముల, దేశ్ముఖ్ లను తరిమిన మహావీరుడు కాసం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సభను మండలంలోని ఆయన స్వగ్రామం నీర్మాల గ్రామంలో మండల సిపిఐ (ఎం) కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు, అపార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హజరుకానున్నారు . ఈ కార్యక్రమంను పార్టీ నాయకులు, సానుభూతి పరులు, ప్రజాసంఘాల పాల్గొని అయన ఆశయాలను కోనసాగించాలని వర్ధంతి సభని విజయవంతం చేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటి వెంకట్ రెడ్డి, పయ్యావుల బిక్షపతి, గడ్డం యాదగిరి, కున్సోత్ మాలు, రెడ్డిరాజుల నారాయణ, జాటోతు శ్రీను నాయక్, గోడిశాల రాములు, కాసర్ల యాదిరెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష ఎన్నికకు వ్యతిరేకంగా వెనిజులాలో ఆందోళనలు

▶▶ పోలీస్ కాల్పుల్లో 11 మంది మృతి



**దేస్క్, నేటిధాత్రి:**
వెనిజులా దేశాధ్యక్షుడిగా మళ్లీ నికోలస్ మదురో విజయం సాధించడంతో.. ఆ ఎన్నికను వ్యతిరేకిస్తూ ప్రజలు దేశవ్యాప్తంగా మరోసారి ఆందోళనలు చేపట్టారు. గత నాలుగు రోజులుగా ఈ ఆందోళనలు కొనసాగుతున్నాయి. నిరసనకారులను చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు వారిపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగిస్తున్నారు. ఈ ఘటనల్లో ఇప్పటిరకు 11 మంది ఆందోళనకారులు మరణించారు. దేశ రాజధాని సెంట్రల్ కరాకాస్‌లో వేల మంది ప్రదర్శన చేపట్టారు. మురికి వాడల నుంచి, పర్వత ప్రాంతాల నుంచి కూడా జనం కొన్ని మైళ్ల దూరం జనం నడిచివచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ మార్గంలో ర్యాలీ తీశారు. ఎన్నికల్లో గెలిచినట్లు మాడురో ప్రకటించిన నేపథ్యంలో ప్రజలు ఆందోళనకు దిగారు. ఫలితాల్లో మోసం జరిగినట్లు ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రతిపక్ష నేత ఎడ్మండో గొంజాలేజ్ 73.2 శాతం ఓట్లతో గెలుపొందినట్లు ప్రతిపక్షాలు చెబుతున్నాయి. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న మదురోను గద్దె దించేందుకు .. ఈసారి ప్రతిక్షాలు ఒక్కటయ్యాయి. ఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు, ఎన్నికకు వ్యతిరేకంగా ప్రజల ఆందోళనల నేపథ్యంలో పోలింగ్ స్టేషన్లకు చెందిన ఓటింగ్ రికార్డులను రిలీజ్ చేయాలని పశ్చిమ, లాటిన్ అమెరికా దేశాలు డిమాండ్ చేశాయి. మాడురో ఎన్నికను అర్జెంటీనా కూడా వ్యతిరేకించింది. బ్యూనస్ ఎయిరిస్‌లో ఉన్న వెనిజులా దౌత్యవేత్తలను రీకాల్ చేసింది. చిలీ, కోస్టారికా, పనామా, పెరూ, డామినికన్ రిపబ్లిక్, ఉరుగ్వే దేశాల్లో ఉన్న వెనిజులా దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించారు. పనామా, డామినికన్ రిపబ్లిక్ దేశాలకు వెళ్లాల్సిన విమానాలను కూడా వెనిజులా రద్దు చేసింది.

# పదవి విరమణ పొందుతున్న బి.వి.ఎస్ శర్మగారికి సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:**
తేదీ 31.07.2024న కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈనెలలో పదవీ విరమణ పొందుతున్న. బి.వి.ఎస్ శర్మకి సన్మానం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమము కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ప్లానింగ్) జి. వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పదవి విరమణ పొందుతున్న . బి.వి.ఎస్ శర్మ కి ఘనంగా పుష్పగుచ్ఛంతో మరియు శాలువాలతో కొత్తగూడెం ఏరియాలోని అధికారులు మరియు జిఎం కార్యాలయంలోని అధికారులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బి.వి.ఎస్ శర్మ, డి.జి.ఎం. (ఎం.వి.టి.సి) కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఎస్.ఓ.టు జిఎం జి వి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డీజీఎం (ఐ ఈ డి) ఎన్. యోహాను, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం రమేష్, అధికారులు పాలడుగు శ్రీనివాస్, కే.వి.ఆర్ . ప్రకాశ్, కరీముల్లా, వి.మధుకర్, తోట సత్యనారాయణ, ఎస్. సదానందం, ఎస్. శ్రీ రామచంద్ర మురళి, మదన్మోహన్, బి మాధవ్, ఎ. ఉపేందర్ బాబు, అనిల్, బి శంకర్, శేషశ్రీ, ఎం. శ్రావణ్ కుమార్, జి.సంఘ మిత్ర, మరియు ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్‌కార్డు హెూల్డర్లకు మూడు వారాల్లో అమెరికా పౌరసత్వం!




**వాషింగ్టన్, నేటిధాత్రి:** అమెరికాలో గ్రీన్‌కార్డు ఉన్న భారతీయులు మూడు వారాల్లో పౌరసత్వం కూడా పొందవచ్చని ఏషియన్ అమెరికన్ పసిఫిక్ ఐలాండర్స్ (ఆపీ) విక్టరీ ఫండ్ చైర్మన్ శేఖర్ నరసింహన్ తెలిపారు. బైడెన్ ప్రభుత్వంలో పౌరసత్వం పొందటం సులువు అని పేర్కొన్నారు. నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అత్యధికంగా ఉన్న భారతీయుల ఓటు కీలకం కానున్నది. సుమారు 10 లక్షల మంది భారతీయులు గ్రీన్ కార్డు కోసం వేచి ఉన్నట్టు గణాంకాలు తెలుపుతున్నాయి. వీరిలో డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు వంటి నైపుణ్యం గల మేధావులు ఉన్నారు. గ్రీన్‌కార్డు ఉండి ఐదేండ్లుగా అమెరికాలో నివసిస్తున్న వారు వెంటనే పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలని నరసింహన్ సూచించారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అధ్యక్ష బరిలో నిలిచిన నేపథ్యంలో భారతీయ అమెరికన్లు, ఆసియా వాసుల్లో ఆసక్తి నెలకొంది.

# ఉత్తర కొరియాలో వరదలు

♦ విపత్తు సహాయక చర్యల్లో పాల్గొన్న అధ్యక్షుడు కిమ్




**ఉత్తర కొరియా, నేటిధాత్రి:**
ఉత్తర కొరియా ను భారీ వర్షాలు ముంచెత్తాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదలు సంభవించాయి ఈ వరదలకు వేల మంది నిరాశ్రయులయ్యారు. చైనా సరిహద్దుల్లోని సినాయిజు, ఉయిజు పట్టణాలు తీవ్ర ప్రభావితమయ్యాయి. ఉయిజు కౌంటీలోని సుమారు 4 వేల ఇళ్లు వరదనీటిలో మునిగిపోయినట్లు రాష్ట్ర మీడియా కేసీఎన్ఏ తెలిపింది. దాదాపు 3 వేల హెక్టార్లలో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యాయి. రోడ్లు, వంతెనలు ఎక్కడికక్కడ వరద ప్రవాహానికి కొట్టుకుపోయి. వరద పరిస్థితిని అంచనా వేసేందుకు అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ (%ఖఱఎ జీశీఅస్త్ర ఖఅ%) నేరుగా రంగంలోకి దిగారు. విపత్తు సహాయక చర్యల్లో పాల్గొన్నట్లు స్థానిక మీడియా నివేదించింది. పడవ సాయంతో ముంపు ప్రాంతాల్లో (%ఘటటవష్వస ఖతీమ్ఘం%) పర్యటించి పరిస్థితి అంచనా వేసినట్లు పేర్కొంది. మరోవైపు వరదల నేపథ్యంలో అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించారు.

# గ్రామస్తులను పట్టించుకోని గ్రామపంచాయతీ




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో వస్తున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విస్తరించడంతో గ్రామాలను ప్రజలు అనారోగ్యాన బారిన పడుతున్నారని దీనికి సంబంధించి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది తగు చర్యలు తీసుకోవడం లేదని పాలకవర్గం రద్దు అయినప్పటి నుండి గ్రామంలోని పరిశుభ్రతపై.ప్రజలపై ప్రత్యేక.దృష్టి. పెట్టడం లేదని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మోరులు రోడ్లు ఎక్కడికి ఆ క్కడ చెత్తాచెదరంతో నిండిపోయి ఉందని సంబంధిత అధికారులు శ్రద్ధ వహించకపోవడంతో గ్రామాల్లో చాలా చోట్ల అస్తవ్యస్తంగా ఉందని గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు వెంటనే పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కేటాయించాలని గ్రామపంచాయతీ కార్యంలో తగు సిబ్బంది ఉన్నప్పటికీ పాలన యంత్రాంగం తగు చర్యలు తీసుకోకపోవడం లేదని ప్రజలు అంటున్నారు ఇకపై అయినా గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ ఉద్యోగులు సంబంధిత శుభ్రతపై శ్రద్ధ వహించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# గోవాలో మద్యపానాన్ని నిషేధించండి
# బీజేపీ ఎమ్మెల్యే డిమాండ్



**పనాజీ, నేటిధాత్రి:**
పనాజీ గోవాలో మద్యపానాన్ని నిషేధించాలని బీజేపీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న మద్యపానం కారణంగా రోడ్డు ప్రమాదాలు, పారిశ్రామిక యూనిట్లలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు మరణిసున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు ఆయన డిమాండ్‌ను వ్యతిరేకించారు. నార్త్ గోవాలోని మాయెమ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే ప్రేమేంద్ర షెట్, మంగళవారం అసెంబ్లీలో మాట్లాడారు. 'వికసిత్ భారత్, వికసిత్ గోవా' కోసం గోవాలో మద్యం వినియోగాన్ని నిషేధించాలని అన్నారు. 'రాష్ట్రంలో మద్యం ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయవచ్చు. కానీ గోవాలో మద్యం వినియోగాన్ని నిషేధించాలి' అని అన్నారు. కాగా, బీజేపీ ఎమ్మెల్యే ప్రేమేంద్ర షెట్ డిమాండ్‌ను తోటి బీజేపీ ఎమ్మెల్యేలు తిరస్కరించారు. పర్యాటకులు గోవాకు రావడానికి మద్యం కూడా ఒక కారణమని కొందరు ఎమ్మెల్యేలు తెలిపారు. గోవాలో రెస్టారెంట్ వ్యాపారాలను మూసివేయాలని షెట్ కోరుకుంటున్నారా? అని పలు హెూటల్స్ నిర్వహిస్తున్న బీజేపీ మహిళా ఎమ్మెల్యే డెలిలా లోబో ప్రశ్నించారు. గోవాలో మద్యాన్ని నిషేధించడం సాధ్యం కాదని ఆప్ ఎమ్మెల్యే క్రూజ్ సిల్వా అభిప్రాయపడ్డారు.

# ఆత్మ రక్షణకు కరాటే అవసరం



**శ్రీరాంపూర్, (మంచిర్యాల) నేటిధాత్రి:**
శ్రీరాంపూర్ ప్రాంతం 16వ వార్డు లోని సాక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కరాటే మాస్టర్ భూమయ్య ఆధ్వర్యంలో కరాటే లో శిక్షణ పొందిన చోటాకాన్ జపాన్ కరాటే- డూ ఇండియా హెూంబు కరాటే విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణ పరమైన గుర్తింపు బెల్ట్ లను అందించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ ఎస్ఐ లక్ష్మీప్రసన్న, స్థానిక కౌన్సిలర్ లావణ్య దేవేందర్ తో హాజరై బెల్ట్ లను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం విద్యార్థులు అందరూ కరాటే నేర్చుకోవాలని అన్నారు. దాని ద్వారా మంచి క్రమశిక్షణ, నడవడిక, ఆత్మవిశ్వాసం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. బాలికలకు కరాటే చాలా ముఖ్యమని ఈ సందర్భంగా తెలిపారు.

# మృతు రాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

▶▶ గణపురం తాజా మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్



**గణపురం, నేటిధాత్రి:**
భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం బుద్ధారం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన మునుకుంట్ల సాంబలక్ష్మి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ విరివెంట సంగయ్య మత్స్యశాఖ అధ్యక్షుడు రాజు మాలభద్రయ్య సంపత్ రావ్ కొవ్వూరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని వేడుకొన్నారు

# కలెక్టర్ ను కలిసిన గ్రీన్ ఫీల్డ్ భూ బాధితులు



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని నవాబుపేట గ్రామ రైతులు బుధవారం రోజున కలెక్టర్ ను కలిసిన భూభాధిత రైతులు నవాబుపేట గ్రామం లో నుండి పోతున్న గ్రీన్ ఫీల్డ్ లో భూమి కోల్పోతున్న రైతులు కసి రెడ్డి రత్నాకరరెడ్డి,బిల్ల సత్యనారాయణ రెడ్డి,చెక్క నర్సయ్య లు కలెక్టర్ ను కలిసి భూమికి ఎకరా కోటి రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# విద్యార్థిపై కాల్పులు జరిపిన ఐదేళ్ల బాలుడు



**పాట్నా, నేటిధాత్రి:**
పాట్నా ఐదేళ్ల బాలుడు స్కూల్ బ్యాగ్‌లో గన్ తెచ్చాడు. ఒక విద్యార్థిపై కాల్పులు జరిపాడు. దీంతో ఆ స్టూడెంట్ గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పెద్ద సంఖ్యలో ఆ స్కూల్ వద్దకు చేరుకున్నారు. బీహార్‌లోని సుపాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లాల్‌పట్టి ప్రాంతంలోని సెయింట్ జోన్ బోర్డింగ్ స్కూల్‌లో ఐదేళ్ల బాలుడు నర్సరీ చదువుతున్నాడు. బుధవారం స్కూల్ బ్యాగ్‌లో గన్ దాచి పాఠశాలకు వచ్చాడు. మూడో తరగతి చదువుతున్న పదేళ్ల బాలుడిపై ఆ గన్‌తో కాల్పులు జరిపాడు. ఆ విద్యార్థి అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో అతడి చేతిలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. గాయపడిన అతడ్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తనపై కాల్పులు జరిపిన బాలుడితో ఎలాంటి గొడవ జరుగలేదని ఆ విద్యార్థి చెప్పాడు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రైవేట్ స్కూల్ వద్దకు చేరుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్‌ను అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న కాల్పులు జరిపిన బాలుడు, అతడి తండ్రి కోసం పోలీసులు వెతుకుతున్నారు. విద్యార్థుల బ్యాగులను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్ని స్కూల్స్‌ను ఆదేశించారు. మరోవైపు ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇది తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆ స్కూల్ వద్దకు చేరుకున్నారు. పాఠశాలలో కాల్పుల సంఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆ స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు



**కరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం పరిధిలోని వీరపురం క్రాస్ వద్ద ముమ్మరంగా వాహనా తనిఖీ నిర్వహించిన కరకగూడెం ఎస్సై రాజేందర్. ప్రతి వాహనదారుడు, అన్ని పత్రాలు కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి వాహనదారుడు వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని ఆయన అన్నారు. ద్విచక్ర వాహన దారుడు వాహనానికి నెంబర్ ప్లేట్ కచ్చితంగా ఉండాలని లేని పక్షంలో నూతన చట్టాల ప్రకారం వారికి శిక్ష అర్హులని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హెల్మెట్ ధరించడం వలన ప్రాణహాని జరగదని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నీయమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష పడుతుందని ఆయన తెలిపారు. ట్రాక్టర్ యజమానులు దమ్ము చక్రాలతో రోడ్లమీద తిరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీశైలం, రమేష్, రాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలుగా మారిన చిన్ననాటి స్నేహితులు




**శామీర్‌పేట, నేటిదాత్రి:**
చెడు వ్యసనాలకు బానిసైన బాల్య స్నేహితులు కరడుగట్టిన నేరస్తులుగా మారారు. దేవాలయాలను టార్గెట్ చేస్తూ.. దొంగతనాలు చేస్తున్నారు. శ్రీనివాసుడికే శఠగోపం పెట్టాలనుకున్న నిందితులు.. పోలీసులకు పట్టుబడి కటకటాల పాలయ్యారు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ కేసు వివరాలను మంగళవారం బాలానగర్ డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. శామీర్‌పేట పరిధిలోని అలియాబాద్ రత్నాలయంలో ఈనెల 23న అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి శ్రీనివాసుడికే శఠగోపం పెట్టారు. ఏకంగా 10 తులాల బంగారం, 13.5 కిలోల వెండి ఆభరణాలతో పాటు 60 కిలోల పంచలోహ విగ్రహాలు ఎత్తుకెళ్లారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు.. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, మేడ్చల్ ఏసీపీ రాములు నేతృత్వంలో శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో శామీర్‌పేట, సీసీఎస్, మేడ్చల్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు సంయుక్తంగా బృందాలుగా ఏర్పడ్డారు. పాత నేరస్తుల జాబితాలను తిరగవేస్తూనే.. సీసీ టీవీలను పర్యవేక్షిస్తూ నేరస్తుల ఆట కట్టించారు. దాదాపు 400 సీసీ టీవీలను పరిశీలించి నిందితులను గుర్తించి పట్టుకున్నారు. నేరస్తులపై ఇప్పటికే శామీర్‌పేట, మేడ్చల్, పేట్ బషీరాబాద్, జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో దాదాపు రూ.70 లక్షల సొత్తును నిందితులు చోరీ చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఈ సమావేశంలో ఏసీపీ రాములు, సీఐలు శ్రీనాథ్, నర్సింహారాజు, ఎస్ఐ మునిందర్, సిబ్బంది లాలు సింగ్, హరీశ్, పాలాక్ష, మహేశ్, రాజరత్నం, పెద్దయ్య పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు బానిసలై..

మేడ్చల్ మండలంలోని కండ్లకోయకు చెందిన నీలపు నీలయ్య అలియాస్ అనిల్, మేడ్చల్ పట్టణానికి చెందిన చింతాల శ్రీను చిన్ననాటి నుంచి స్నేహితులు. ఒకటి నుంచి 10వ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం వీరు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయలో చెత్త దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. చెడు వ్యసనాలకు బానిసలయ్యారు. డబ్బు కోసం దొంగతనాలు చేయడం మొదలుపెట్టారు. శామీర్‌పేట, మేడ్చల్, పేట్ బషీరాబాద్, జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్ల పరిధిలో 13 నేరాలు చేశారు. చివరిగా రత్నాలయంలో కూడా ఏకంగా ఆ శ్రీనివాసుడికే శఠగోపం పెట్టాలనుకొని దొంగతనం చేశారు. అయితే, వారి అంచనాలు తారుమారు అయ్యాయి. రత్నాలయం చోరీని ఛాలెంజ్‌గా తీసుకున్న సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డారు. మేడ్చల్ మండలం, మునిరాబాద్ సమీపంలోని ఓఆర్ఆర్ అండర్ పాస్ వద్ద నగరానికి చెందిన మహమ్మద్ అస్లాం అలీకి ఆభరణాలు, విగ్రహాలను విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు వారిని పట్టుకుని బంగారు, వెండి ఆభరణాలతో పాటు పంచలోహ విగ్రహాలు, నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆభరణాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ముషీరాబాద్‌కు చెందిన షరీఫ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# పాంగాంగ్ సరస్సుపై చైనా కొత్త వంతెన




**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** లధక్‌లోని పాంగాంగ్ సరస్సుపై చైనా కొత్త వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసింది. దీనికి సంబంధించిన చిత్రాలను 'ఎన్‌డీటీవీ' 2022 జనవరిలోనే ప్రచురించింది. 400 మీటర్ల పొడవైన ఈ వంతెనపై ప్రస్తుతం తేలికపాటి వాహనాల రాకపోకలు సాగుతున్నట్టు ఈ నెల 22న ఎన్‌డీటీవీకి అందిన కొత్త చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. 1958 నుంచి చైనా ఆధీనంలో ఉన్న భూభాగంలో నిర్మితమైన ఈ వంతెన.. లధక్‌లో భారత్-చైనా మధ్య గల వాస్తవాధీన రేఖకు సమీపాన ఉన్నది. పాంగాంగ్ సరస్సు ఉత్తర-దక్షిణ ప్రాంతాల మధ్య వేగంగా రాకపోకలు సాగించేలా ఈ వంతెన చైనా బలగాలకు వీలుకల్పిస్తుంది. భారత్‌కు అభిముఖంగా చైనా బలగాలను నేరుగా, త్వరగా మోహరించేందుకు ఈ వంతెన దగ్గరి దారిలా ఉపకరిస్తుందని ఉపగ్రహ చిత్రాల నిపుణుడు, ఇంటెల్ ల్యాబ్ పరిశోధకుడు డామియన్ సైమన్ తెలిపారు.






# పూరి జగన్నాథ్‌తో నాకు గొడవలు లేవు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న 'పుష్ప 2' ఏ ముహూర్తాన వాయిదా పడిందో కానీ అప్పటినుంచి ఆ డేట్ కోసం టాలీవుడ్‌తో బాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలు క్యూ కట్టిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ పుష్ప ఆగష్టు 15న విడుదల చేస్తామని ప్రకటించి ఆ తర్వాత డిసెంబర్ 06వ తేదీకి వాయిదా వేశారు. అయితే పుష్ప పక్కకి తప్పుకోవడంతో ఆ ప్లేస్‌లోకి రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్ వచ్చి చేరింది. అయితే ఈ సినిమా సోలోగా విడుదల అవుతుంది ఈ ఇండిపెండెన్స్‌కి అని అంతా అనుకున్నారు. కానీ ఎటునుంచి వచ్చిందో తెలిదు. వైల్డ్ కార్డ్‌లా ఎంట్రీ ఇచ్చింది రవితేజ మిస్టర్ బచ్చన్. ఈ సినిమా కూడా ఆగష్టు 15న బరిలోకి దిగబోతున్నట్లు ప్రకటించింది. అయితే ఈ క్రమంలోనే తమిళం నుంచి తంగలాన్ కూడా వస్తుంది. దీంతో ఈ మూడు సినిమాలు బాక్సాఫీస్ వద్ద క్లాష్ అవ్వబోతున్నట్లు సినీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అయితే తమిళం నుంచి వస్తున్న తంగలాన్ తెలుగులో ఎఫెక్ట్ చూపకపోయిన డబుల్ ఇస్మార్ట్ %-% మిస్టర్ బచ్చన్ రెండు ఢీకొట్టే అవకాశముంది. అయితే డబుల్ ఇస్మార్ట్ టీమ్.. బచ్చన్ టీమ్‌ను కలిసి మూవీని వాయిదా వేసుకోమని అడిగినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనికి బచ్చన్ టీం ఒప్పుకోకపోవడంతో నిర్మాత చార్మీ రవితేజతో పాటు మిస్టర్ బచ్చన్ దర్శకుడు హరీశ్ శంకర్‌ను సోషల్ మీడియాలో బ్లాక్ చేసినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై చిత్రబృందం కూడా స్పందించలేదు. అయితే రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ ప్రమోషన్స్‌లో పాల్గొన్న హరీశ్ శంకర్ తాజాగా ఇస్మార్ట్ టీంతో ఉన్న వివాదంపై స్పందించాడు. పూరి జగన్నాథ్ సినిమాతో పాటు మీ సినిమా ఒకేసారి విడుదల కాబోతుంది దీనిపై మీ అభిప్రాయం ఏంటి అని రిపోర్టర్ అడుగగా.. పూరితో నేను పోల్చుకోలేను. ఆయన ఒక దిగ్గజం. ఆయనతో నా సినిమా వస్తుండటం నా అదృష్టం. నిజానికి రెండు సినిమాలు ఒకే డేట్‌కి రావడం వెనుక ముఖ్య కారణం ఓటీటీ ఇష్యూ ఉండడం అందుకే ముందుగా రిలీజ్ చేస్తున్నా.. అంతేకాని నాకు పూరి సర్‌కి ఎలాంటి గొడవలు లేవు. అంటూ హరీశ్ శంకర్ చెప్పుకోచ్చాడు.


# తంగం అంతరంగం హాయిగా

'ఆర్ఆర్ఆర్' వచ్చి రెండేండ్లు నిండి మూడో ఏడు నడుస్తున్నది. ఇంకా ఎన్టీఆర్ నుంచి సినిమా రాలేదు. ఆయన అభిమానుల్ని బాధిస్తున్న విషయం ఇది. తారక్ మాత్రం ఖాళీగా లేకుండా ఇటు 'దేవర'తో అటు 'వార్'తో బిజీబిజీగా ఉన్నారు. ఎట్టకేలకు 'దేవర-1' షూటింగ్ తుదిదశకు చేరుకుంది. ఈ సినిమాతో ఫ్యాన్స్‌కి వండర్‌ఫుల్ ట్రీట్ ఇచ్చేందుకు దర్శకుడు కొరటాల శివ సిద్ధమవుతున్నారు. తాజాగా ఎన్టీఆర్, జాన్వీకపూర్‌లపై ఓ అద్భుతమైన రొమాంటిక్ సాంగ్‌ని చిత్రీకరించారు కొరటాల. ఈ పాటను త్వరలోనే మేకర్స్ విడుదల చేయనున్నారు. రామజోగయ్యశాస్త్రి ఈ పాట రాశారు. తాజాగా ఆయన తన ఎక్స్‌లో (ట్విటర్) ఈ పాట గురించి స్పందించారు. 'తంగం అంతరంగం హాయిగా ఉయ్యాల లూగుతున్నట్టుంటుంది.. ఇప్పుడే విన్నా.. అతి త్వరలో సాంగ్ వచ్చేస్తోంది.. వెయిట్ చేసినందుకు మంచి ఫలితం ఉంటుంది.' అనేది ఈ ట్వీట్ సారాం శం. మొత్తానికి ఒక్క ట్వీట్‌తో అభిమానులో అంచనాలు పెంచేశారు రామజోగయ్యశాస్త్రి. ఇందులో జాన్వికపూర్ పాత్ర పేరు 'తంగం'. ఆమె పేరు మీదే ఈ పాట నడుస్తుందని శాస్త్రి క్లారిటీ ఇచ్చేశారు. తంగం అంటే తమిళంలో బంగారం అని అర్థం. ఏదేమైనా సెప్టెంబర్ చివరివారంలో సినిమా విడుదల కానుంది. ఇది హిట్ అయిన వెంటనే 'దేవర 2' షూటింగ్ మొదలవుతుంది. ఇందులో సైఫ్‌అలీఖాన్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే.



# కేవలం క్లైమాక్స్‌కి 8కోట్లు

నందమూరి కల్యాణ్‌రామ్ ఇప్పటికి హీరోగా 20 సినిమాలు పూర్తి చేశారు. ఆయన 21వ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. 8కోట్ల ఖర్చుతో కల్యాణ్‌రామ్ కెరీర్లోనే అత్యంతభారీగా ఈ సినిమా ట్కక్లైమాక్స్‌ని మేకర్స్ పూర్తి చేశారు. కేవలం క్లైమాక్స్‌కి 8కోట్లు ఖర్చు చేయడం కల్యాణ్ రామ్ కెరీర్‌లో ప్రథమం. హైదరాబాద్ శివార్లలో.. బ్రహ్మకడలి మ్యాసీవ్‌గా డిజైన్ చేసిన భారీ సెట్‌లో, యాక్షన్ కొరియోగ్రాఫర్ రామకృష్ణ పర్యవేక్షణలో ఈ ట్కక్లైమాక్స్‌ని చిత్రీకరించారు. ప్రముఖ తారాగణంతోపాటు వెయ్యిమంది జూనియర్ ఆర్టిస్టులు కూడా ఈ ట్కక్లైమాక్స్ సీక్వెన్స్‌లో పాల్గొనడం విశేషం. సినిమాకే ఈ ట్కక్లైమాక్స్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్ల విరామం తర్వాత విజయశాంతి ఇందులో ఐపీఎస్ అధికారిగా కమాండింగ్ కేరక్టర్ చేస్తుండటం మరో విశేషం. సోహైల్‌ఖాన్, సాయిమంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, సమర్పణ: ముప్పా వెంకయ్య, నిర్మాణం: అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్.



# హైప్ పెంచేస్తున్న గోపీచంద్ జర్నీ ఆఫ్ విశ్వం



ఈ ఏడాది భీమా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. గోపీచంద్ చాలా కాలంగా బ్లాక్ బస్టర్ హిట్ కోసం ఎదురుచూస్తున్న శ్రీను వైట్ల దర్శకత్వంలో నటిస్తున్న మూవీ 32. విశ్వం టైటిల్‌తో వస్తోన్న ఈ మూవీ ఫస్ట్ స్ట్రైక్‌లో తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ గూస్‌బంప్స్ తెప్పించే టైటిల్ ట్రాక్ గోపీచంద్‌ను కొత్త గెటప్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచుతోంది. తాజాగా జర్నీ ఆఫ్ విశ్వం వీడియోను షేర్ చేశారు మేకర్స్. శ్రీను వైట్ల నుంచి ప్రేక్షకులు ఆశించే ఫన్, సీరియస్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు తాజా వీడియోతో క్లారిటీ వస్తోంది. ఈ చిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై పాపులర్ డిస్ట్రిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దోనెపూడి పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి నిర్మిస్తున్నారు. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ హిందీలో డైలాగ్ చెబుతూ ఇప్పటికే సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు గోపీచంద్. విశ్వంలో కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. గోపీచంద్ ఈ సారి ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్‌డ్ ఎంటర్‌టైనింగ్ రోల్‌తో రాబోతున్నట్టు ఫస్ట్ స్ట్రైక్‌తో అర్థమవుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా ఇది.


# ఇక చాలు ఆపండి
## ఆ హీరోయిన్‌కి దిష్టి తగులుతుంది

తెలుగు సినీ పరిశ్రమకు ఎంతో మంది కథానాయికలు వచ్చారు.. అయితే ఇందులో సక్సెస్‌ఫుల్‌గా కెరీర్ రన్ చేసే కథానాయికలు తక్కువే అని చెప్పాలి. కొందరికి టాలెంట్ లేకపోయినా అదృష్టం కలిసొచ్చి టాప్ కథానాయికల జాబితాలో చేరిపోతారు. మరికొంత మంది టాలెంట్ వున్న వారికి ఆవగింజ అంత అదృష్టం కూడా లేకపోవడంతో కొన్ని సినిమాలు చేసి కెరీర్‌కు ముగింపు చెప్పేస్తారు. అయితే ఇక్కడ అందంతో పాటు అభినయం కలిగిన కథానాయికలు కోట్లల్లో పారితోషికం తీసుకున్న వాళ్లు కూడా లేకపోలేదు. అయితే తాజాగా అందరి దృష్టి మిస్టర్ బచ్చన్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మీద పడింది. మాస్ కథానాయకుడు రవితేజ, డైరెక్టర్ హరీష్‌శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మాస్ ఎంటర్‌టైనర్ మిస్టర్ బచ్చన్. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రం నుంచి ఏ ప్రమోషన్ కంటెంట్ రిలీజ్ చేసినా ఈ చిత్ర హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలుస్తుంది. ఆమె డ్యాన్సులు, అందం కుర్రకారుని అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఇటీవల జరిగిన మిస్టర్ బచ్చన్ టీజర్ రిలీజ్ వేడుకలో ఆమె స్టేజిపై వేసిన డ్యాన్స్ మూమెంట్స్ కుర్రకారు గుండెల్లో గిలిగింతలు పెట్టాయి. అంతేకాదు ఈ సినిమాలో ఆమె డ్యాన్స్ స్టెప్స్ కూడా అదనపు ఆకర్షణగా నిలువనున్నాయి. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన సితార్, రెప్పల్ డప్పుల్ సాంగ్స్, టీజర్ లో తన బ్యూటీఫుల్ స్క్రీన్ ప్రజెన్స్ తో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేశారు భాగ్యశ్రీ. ఇప్పుడు ఎక్కడ చూసిన భాగ్యశ్రీ ఫోటోలే వైరల్ అవుతున్నాయి. ఆమెను టాలీవుడ్ అప్ కమింగ్ క్రేజీ హీరోయిన్ అంటున్నారు. భాగ్యశ్రీ పెర్ఫార్మెన్స్ ని బిగ్ స్క్రీన్ పై చూడటానికి ఆడియన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమా కోసం తన పాత్రకు ఆమె తెలుగులో డబ్బింగ్ చెప్పుకోవడం విశేషం. అయితే ఈ కథానాయికపై అప్పుడే అన్ని అంచనాలు పెంచేస్తూ.. భాగ్యశ్రీ బోర్సే మీద భారం మోపుతున్నారు. అయితే కొంత మంది మాత్రం సినిమా విడుదల వరకు ఆగండి.. ఆమె పర్‌ఫార్మెన్స్ డ్యాన్స్ స్టెప్స్ చూసి ఆమెను ఆకాశానికి ఎత్తుందాం.. అంతేకాని ముందునుంచే అంచనాలు పెంచేసి. .ఆమె అందాన్ని అంతలా పొగిడితే ఆమెకు దిష్టి తగిలేయదు.. అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# సొంతంగా డబ్బింగ్ చెప్పేసింది

సినిమా విడుదలకు ముందే స్టార్ స్టేటస్‌ని సొంతం చేసుకున్నది భాగ్యశ్రీ బోర్సే. ప్రస్తుతం ఈ అందాలభామ డేట్స్ కోసం నిర్మాతలు క్యూ కట్టారనేది ఫిల్మ్‌వర్గాల టాక్. రవితేజ హీరోగా హరీశ్‌శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'మిస్టర్ బచ్చన్' ద్వారా ఈ ముద్దుగుమ్మ కథానాయికగా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 15న సినిమా విడుదల కానుంది. అందుకే మిగిలివున్న వర్క్‌ని చకచకా పూర్తి చేస్తున్నారు చిత్రబృందం. తాజాగా భాగ్యశ్రీ తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పేసుకొని తన బాధ్యతను పూర్తి చేసేసుకుంది. తన మాతృభాష తెలుగు కాకపోయినా కష్టపడి నేర్చుకొని తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పడంతో అందరూ భాగ్యశ్రీని అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఆమె డెడికేషన్ని ప్రశంసిస్తున్నారు. ఇప్పటివరకూ విడుదలైన ప్రచారచిత్రాల్లో భాగ్యశ్రీ బోర్సే స్క్రీన్ ప్రెజెన్స్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిందని, ఎక్కడ చూసినా ఆమె ఫొటోలే వైరల్ అవుతున్నాయని, విడుదలకు ముందే టాలీవుడ్ అప్ కమింగ్ క్రేజీ హీరోయిన్ అంటూ ఆమెను కొనియాడుతున్నారని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.



# బర్త్ డే గాళ్
## కియారా అద్వానీకి శుభాకాంక్షలు

టాలీవుడ్ సినీ జనాలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ భామ కియార అద్వానీ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కియారా అద్వానీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త లుక్ ఒకటి షేర్ చేశారు మేకర్స్. కియారా అద్వానీ బార్బీడాళ్‌లా కలర్‌ఫుల్‌గా మెరిసిపోతున్న ఈ లుక్ జరగండి జరగండి పాటలోనిది అని పోస్టర్‌తో తెలిసిపోతుంది. ఈ స్టిల్ ఇప్పుడు నెటిజన్లను ఇంప్రెస్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీకి ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన జరగండి జరగండి పాట నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ సాంగ్‌లో రాంచరణ్, కియారా అద్వానీ కలర్ ఫుల్ డ్యాన్స్‌కు అభిమానులు ఫిదా అయిపోవడం గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాయి విజువల్స్. గేమ్‌ఛేంజర్‌లో సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని తెలుస్తోండగా.. తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుందని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తున్నాడు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ అంది స్తున్నారు.




# తారక్ దేవర లొకేషన్ స్టిల్‌తో జాన్వీకపూర్ ఆసక్తికర పోస్ట్

మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న టాలీవుడ్ పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఒకటి దేవర జూనియర్ ఎన్టీఆర్ టైటిల్‌లో రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. దేవర రెండు పార్టులుగా రాబోతుండగా.. పార్టు 1 సెప్టెంబర్27 న గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ అభిమానుల్లో జోష్ నింపుతోంది కొరటాల టీం. ఈ చిత్రంతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ బ్యూటీ తల్లి శ్రీదేవికి తగ్గ తనయగా పక్కా ప్రొఫెషనల్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. జాన్వీకపూర్ దేవర షూటింగ్ టైంను ఫుల్ ఎంజాయ్ చేస్తోంది. తన అభిమానులు, ఫాలోవర్ల కోసం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఆసక్తికర విషయాన్ని షేర్ చేసింది. దేవర షూటింగ్ బ్రేక్‌లో లంచ్ టైంలో పసందైన విందు భోజనం ఫొటోను అందరితో పంచుకుంది. డైనింగ్ టేబుల్‌పై బిర్యానీ, చికెన్, డిషెస్‌తోపాటు పలు శాఖాహార వంటకాలున్న స్టిల్ షేర్ చేస్తూ.. దేవర షూటింగ్‌ను ఇందుకే ప్రేమిస్తున్నానంటూ ఫైర్, లవ్ ఎమోజీలను క్యాప్షన్‌గా ఇచ్చింది. ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం శంషాబాద్‌లో వేసిన స్పెషల్ సెట్‌లో జాన్వీకపూర్, తారక్, ఇతర ఆర్టిస్టులపై వచ్చే భారీ సాంగ్‌ను చిత్రీకరిస్తోంది కొరటాల శివ అండ్ టీం. దేవర షూటింగ్‌ను జెట్ స్పీడ్‌లో పూర్తి చేసి అనుకున్న సమయానికి విడుదల చేసేందుకు కొరటాల టీం ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. దేవర నుంచి అనిరుధ్ రవిచందర్ కంపోజిషన్‌లో విడుదలైన ఫియర్ సాంగ్ తోపాటు గ్లింప్స్ నెట్టింటిని షేక్ చేస్తూ.. మిలియన్లకుపైగా వ్యూస్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# తెలంగాణలో రైతురుణ మాఫీ పండుగ కొనసాగుతోంది

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు . ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు. 'తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైపు బీజేపీ దేశవ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్‌పీకి చట్టబద్ధత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తుంది. ఎఐఅఎం కూటమి భారత దేశ రైతులకు ఓ·౼ాఖ పైన చట్టపరమైన హామీ ఇచ్చి, రుణ విముక్తులను చేస్తుందని ఎక్స్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీకి కట్టుబడి.. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పక్రియను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని అన్నారు. అన్నట్లుగానే తొలి విడత రుణమాఫీ పక్రియను జులై 18న ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. తొలి విడతలో రూ. 1 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేశారు. అర్హులైన 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 కోట్లు జమ చేశారు. రెండో విడతలో భాగంగా 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు విడుదల చేశారు. మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 17.75 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 12,224 కోట్లు జమ చేసి రైతు రుణాలు మాఫీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఆగష్టు 15వ తేదీ నాటికి రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

# కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు కురిపించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జె అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై సిఎం రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్నికలై పోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు. అలాగే... కేటీఆర్‌కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్‌కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించు కోవడానికి
చూస్తున్నారని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్దాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమిషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్టుకు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చెబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ రేపు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో అన్ని స్టేడియంలు,ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్‌లు అంటున్నామని తెలిపారు. వేలఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్, హైదరాబాద్, సైబరాబాద్‌లతో పాటు నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని వెల్లడించారు. ముచ్చర్లలో నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందన్నారు. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం పెట్టుబడులు ఎవరు పెట్టాలన్నా ముచ్చర్లకి రావాలని కోరారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఒక్క పాలసీ ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తామని సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# ద్రవ్యవినిమయ బిల్లుపై పక్కదారి పట్టిన చర్చ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీ బడె&ఝట్ సమావేశాలు ఏడో రోజూ బుధవారం వాడీవేడీగా సాగాయి. పరస్పర విమర్శలు, ఆరోపణలు,దూషణలతో అసలు సమస్యలు పక్కకు పోయాయి. బుధవారం ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. దానిపై సమగ్రంగా సాగాల్సిన చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. అసలు చర్చ కాస్త పక్కదారి పట్టింది. కాసేపు మంత్రులు వర్సెస్ కేటీఆర్‌గా పరిస్థితులు నడవగా.. మరికొద్దిసేపు సీఎం రేవంత్ రెడ్డి–కేటీఆర్‌ల మధ్య పెద్ద మాటల యుద్ధం నడిచింది. ఈ క్రమంలో ఒకింత ఆగ్రహానికి లోనైన ముఖ్యమంత్రి.. కేటీఆర్ రెచ్చగొట్టే ప్రయత్నం చేయకండి అని హెచ్చరించారు! చర్చను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్..గతంలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన పనులపై ఫోకస్ చేస్తూ..కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోయిందని విమర్శలకు దిగారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని ఆరోపణలు చేశారు. ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామని హామీ ఇచ్చారు.. చేయండి. మూసీని లండన్ చేస్తాం అంటున్నారు.. చేయండి. మూసీ సుందరీకరణను స్వాగతిస్తున్నాము. రూ.16వేల కోట్లతో మేము ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కానీ ఇప్పుడు లక్షన్నర కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఎందుకు ప్రతిపాదన పెరిగిందో డీపీఆర్ సబ్మిట్ చేయాలి..?' అని అసెంబ్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి మాట్లాడిన ప్రతి విషయంపైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ గట్టిగా తన వాదనలు వినిపించారు. కేటీఆర్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మోసం అనే ప్రణాళికలు అమలు చేస్తున్నారు. పదేళ్లు ఏలిన మీరు పది నెలలు నిండని ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. బతుకమ్మ చీరల పథకాన్ని ప్రారంభించిన ఏడాది సిరిసిల్లలో నేతన్నలు ఆ చీరలు నేశారా?. మీ బినామీలకు కాంట్రాక్టు ఇచ్చి సూరత్ నుంచి తూకంలో తెచ్చారా?. కమిషన్లు కొట్టి పేదలను మోసం చేశారా.. లేదా?. ఎంఎంటీఎస్‌ను ఎయిర్ పోర్ట్‌లోనికి ఎందుకు అనుమతి ఇవ్వలేదు..? దీని వెనుక ఉన్న కుట్ర ఏంటి?. ముచ్చర్ల భూ సేకరణపై వారే ఊహించుకుంటున్నారు. హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లలా మారుస్తానని మీలా నేనెప్పుడూ అబద్దాలు చెప్పలేదు' అని రేవంత్ రెడ్డి ప్రశ్నలు సంధించారు. అంతకుముందు కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం సాగింది. ద్రవ్య వినిమయ బిల్లుపై అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటానని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి లక్షమందితో పౌర సన్మానం కూడా చేస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు.
మేము చేయకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారన్నారు. కొంచెం ఓపికగా ఉండాలని తెలిపారు. దీనికి తిరిగి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఓపికగా ఉండాల్సింది మంత్రులు అని.. తాము కాదని కేటీఆర్ పేర్కొన్నారు. వంద రోజులలో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఎవరు చెప్పమన్నారని ప్రశ్నించారు. పోస్టులు పెంచమంటే పోలీసులతో దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సన్నాసులు గ్రూప్ 2 వాయిదా వేయమంటున్నారని సీఎం రేవంత్ అవమానిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. జీవో 46సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఇక కేటీఆర్ వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సత్యదూరంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కూడా మాకు పోటీగా హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదన్నారు. కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం అని ప్రజలు నమ్మారన్నారు. మమ్మల్ని గెలిపించారని.. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారన్నారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ఆ హామీని తుంగలో తొక్కారన్నారు. వారికి సామాజిక న్యాయం గురించి మాట్లాడే హక్కు ఉందా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మొదటి బడ్జెట్‌కే ఇంత భయపడితే.. మరో నాలుగు బడ్జెట్‌లు ప్రవేశ పెడితే ఎంత భయపడతారని శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

# ఎన్నికలకు ముందు రజనీకాంత్..తరవాత గజనీకాంత్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజు బుధశారం ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఆపై ద్రవ్య వినిమయ బిల్లుపై సభలో చర్చను బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ మొదలు పెట్టారు. పదేళ్ల క్రితం కిరణ్‌కుమార్‌రెడ్డి.. తెలంగాణ చీకట్లతో నిండిపోతుందని చెప్పారని.. తెలంగాణ వారికి పాలించే సత్తా ఉందా?.. అని ఉమ్మడి రాష్ట్రంలో హేళన చేశారని గుర్తుచేశారు. పదేళ్లలో రాష్ట్ర సంపద పెరిగిందని గతంలో భట్టి విక్రమార్క చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చాక.. మాట మారుస్తున్నారన్నారు. విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందన్నారని.. తెలంగాణ వస్తే శాంతిభద్రతల సమస్యలు వస్తుందన్నారని అన్నారు. ఏపీ – తెలంగాణలో మత ఘర్షణలు వస్తాయన్నారని, అలాగే తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందన్నారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. అంతేకాకుండా తెలంగాణ వారికి పరిపాలన సామర్థ్యం ఉందా? అని కూడా అన్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావని.. ఉన్నవి పోతాయన్నారని తెలిపారు. కానీ ఇప్పుడు టాప్–4 స్టేట్స్‌లో తెలంగాణ ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులోనే పరస్పర విరుద్ధ అంశాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పాలన గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు.. గత కాంగ్రెస్ పాలనపై మేమెందుకు మాట్లాడకూడదని ప్రశ్నించారు. ఓట్లకు ముందేమో అభయహస్తం.. ఓట్ల తర్వాత శూన్యహస్తమని విమర్శించారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. మంచి నిర్ణయాలకు బీఆర్ఎస్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందన్నారు. స్కిల్ వర్సిటీని తప్పకుండా స్వాగతిస్తామని తెలిపారు. రాష్ట్రం క్యాన్సర్, ఎయిడ్స్ రోగిలా దివాలా తీసిందనడం కరెక్ట్ కాదన్నారు. కరోనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందన్నారు. కరోనా ముందు తాము కూడా జీతాలు సక్రమంగానే ఇచ్చామని చెప్పారు. రైతుబంధు, పింఛన్లు, కల్యాణలక్ష్మి ఆగవద్దని అనుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సాయం ఆపకూడదని నిధులు మళ్లించి ఉండవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్లకు 10 నెలలుగా జీతాలు లేవని.. బీఆర్ఎస్ పాలనలో అప్పులు.. రెవెన్యూ బిల్లులకు లోబడి ఉన్నామన్నారు. మేం చేసిన నికర అప్పు రూ.3,85,340 కోట్లు మాత్రమే. మేం చేసిన అప్పులు చెప్పినవాళ్లు.. మేం ఇచ్చిన ఆస్తుల గురించి చెప్పాలి. సంపద చూస్తేనే అప్పులు ఇస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే.. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటూ కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి పౌర సన్మానం కూడా చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అశోక్‌నగర్ వచ్చారు రాహుల్ గాంధీ. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఏడాది లోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. నిజంగా రాహుల్ ట్వీట్, వీరి నిర్వాకం చూసిన తర్వాత గోబెల్స్ బతికి ఉంటే వీళ్ల దగ్గర ట్యూషన్ నేర్చుంటా అని పోతుండే. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని బ్జడెట్‌లో చెప్పారు. నోటిఫికేషన్లు ఎప్పుడు ఇచ్చారు.. పరీక్ష ఎప్పుడు జరిగింది. నియామకాలు ఎప్పుడు ఇచ్చారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఎప్పుడో ఇచ్చామో తేదీలు ఉన్నాయి. స్టాఫ్ నర్సులకు 2022 డిసెంబర్ 20న నోటిఫికేషన్ ఇచ్చి 2023 ఆగస్టులో పరీక్షలు నిర్వహించాం. సింగరేణి ఉద్యోగులకు 2022 జూన్‌లో నోటిఫికేషన్ ఇచ్చి అదే ఏడాది సెప్టెంబర్‌లో పరీక్షలు నిర్వహించాం. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఏప్రిల్ 2022లో నోటిఫికేషన్ ఇచ్చాం. 2022 ఆగస్టులో ప్రిలిమ్స్, 2023 జనవరిలో ఫిజికల్ టెస్టులు, 2023 ఏప్రిల్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించాం. ఇవన్నీ కలిపి 30 వేల ఉద్యోగాలు మేం ఇచ్చాం మేం ఇచ్చాం అంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో పరీక్షలు పూర్తయ్యాయి. ఇప్పుడు వీరు నియామక ప్రతాలు ఇచ్చారు. ప్రజలను, నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించిన మీ మీద ఛార్జిషీటు వేయాలి. జాబుల జాతర బదులు అబద్దాల జాతర నడుస్తుంది. ఇంట్లో ఉన్న క్యాలెండర్ మరో నాలుగు నెలల్లో మారిపోతది కానీ జాబ్ క్యాలెండర్ అత్త లేదు.. పత్త లేదు అని కేటీఆర్ విమర్శించారు. అశోక్‌నగర్‌లో ఏ ఒక్క యువతి, యువకుడు అయినా.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఒక్క ఉద్యోగం వచ్చిందని చెప్పినా.. అక్కడే నేను రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకుంటాను. కొత్తగా ఉద్యోగాలు ఇచ్చారని ఎవరైనా చెబితే అక్కడే ఉన్న సిటీ సెంట్రల్ లైబ్రరీలో మా పార్టీ తరపున లక్షలాది యువకులతో సీఎం, డిప్యూటీ సీఎంకు పౌర సన్మానం చేయిస్తానని కేటీఆర్ తెలిపారు.

# ఉద్యోగాలపై కేటీఆర్ విమర్శలు

- కోట కోడి కథలు చెప్పొద్దని ఎద్దేవా
- విమర్శలు తిప్పికొట్టిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజూ వాడీ వేడీగానే ప్రారంభమయ్యాయి. ద్రవ్య వినిమయ బిల్లుకుపై సభలో చర్చ సందర్భంగా కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యాలపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి నెరవేరుస్తున్నామని.. ప్రజలు సంతృప్తిగా ఉన్నారని.. మేము చేయకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని.. ప్రతిపక్ష నేతలు కొంచం ఓపికగా ఉండండాలని ఆమె సూచించారు. పదేళ్లలో మీరు చేయలేదనే మమ్ములను ఎన్నుకున్నారని, పదినెలలకూడా కాకుండానే విమర్శలు చేస్తే ఎలా అని సీతక్క నిలదీశారు. ఇంటింటికీ ఉద్యోగం పేరుతో పదేళ్లపాటు బీఆర్ఎస్ మోసం చేసిందని.. దీంతో పదేళ్ల పాటు ఓయూకు వెళ్లలేని పరిస్థితి తెచ్చుకున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదని మంత్రి ప్రశ్నించారు. వారి ఉద్యోగాల వ్యవహారం కోట శ్రీనివాసరావు కోడి కథలా ఉందన్నారు. అశా వర్కర్లు, అంగన్‌వాడీల తల్లిదండ్రుల పింఛను గత ప్రభుత్వం తొలగించిందని, చిరుద్యోగుల తల్లిదండ్రుల పింఛను తీసేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు. ధరణి పేరుతో పేదలకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేకే ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారని అన్నారామె. బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఇళ్లు కూడా ఇవ్వలేదని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలలపాటు జీతాలు ఇవ్వలేదని మంత్రి సీతక్క విమర్శించారు. అయితే ఓపికగా ఉండాల్సింది మంత్రులేనని.. తాము కాదని కేటీఆర్ అన్నారు. వంద రోజులలో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఎవరు చెప్పమన్నారని ప్రశ్నించారు. పోస్టులు పెంచమంటే పోలీసులతో దౌర్జన్యం చేయిస్తున్నారని, సన్నాసులు గ్రూప్ టూ వాయిదా వేయమంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని, జీవో 46 సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతు కష్టానికి ఖరీదు కట్టడమే తప్పని.. రైతు భరోసా రూ. 15వేలు ఇస్తామన్నారని.. బడ్జెట్లో ఎందుకు పెట్టలేదని నిలదీశారు. ఓట్లు లేవు కాబట్టి రైతు భరోసా ఇస్తారా? ఎత్తగొడతారా?.. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన మాట నిలుపుకోవాలన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తే రెండుసార్లు ప్రకటనలు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటి వరకు కేవలం రూ. 12వేలు మాత్రమే రుణ మాఫీకి ఖర్చు చేశారని కేటీఆర్ అన్నారు.

# అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం చూపించింది.. బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. శాసనసభలో ద్రవ్య వినిమయం బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. పదేండ్ల నాడు జూన్ 2014లో ఒక అనిశ్చిత పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు గర్వంగా చెప్పొచ్చు. సభకు ఇచ్చిన సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో తెలంగాణ గొప్ప రాష్ట్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. 2022 మార్చి 15న ఇదే సభలో ప్రతిపక్ష హోదాలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అయినప్పటికీ ప్రతి సంవత్సరం సంపద సృష్టిస్తున్నారు. రాష్ట్రాన్ని కరోనా అతాలకుతలం చేసినప్పటికీ ఆ దాడిని తట్టుకొని ఉత్పత్తిని, సంపదను పెంచడం జరిగిందన్నారు. అక్కడ కూర్చోగానే స్వరం మారింది. అయినప్పటికీ వారు ఇచ్చిన అవుట్ లుక్‌లోనే అన్ని విషయాలు వివరంగా చెప్పారు. ఇందులో వాస్తవాలు బయటపడ్డాయని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భారతదేశాన్ని సాదుతున్న రాష్ట్రాల్లో ఒకటి. ఉద్యమాలతో ఉదయించిన తెలంగాణ.. ఉజ్వల తెలంగాణగా ఎదుగుతుంది. ఇందులో రెండో మాట అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికలు లేవు. నాలుగున్నరేండ్ల పాటు కలిసిమెలిసి పని చేసుకోవాలి. మీకు ప్రజలు అవకాశం ఇచ్చారు. డిసెంబర్ 3న చెప్పాం.. పదేండ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటామన్నాం. ప్రతిపక్ష పార్టీగా ఈ రాష్ట్ర ప్రజల బాగు కోరుతూ మీరు తీసుకునే నిర్ణయాత్మక నిర్ణయాలకు సహకారం అందిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. మొన్న కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. శుష్క ప్రియాలు ..శూన్య హస్తాలు, గ్యారెంటీలకు టాటా.. లంకె బిందెల వేట, డిక్లరేషన్లు డీలా.. డైవర్షన్ల మేళా.., హామీ పత్రాలకు పాతర.. శ్వేత పత్రాల జాతర, నిరుద్యోగుల మీద నిర్బంధలు, జర్నలిస్టుల మీద దౌర్జన్యాలు, విమర్శస్తే కేసులు..ప్రశ్నిస్తే దాడులు, నేతన్నల ఆత్మహత్యలు.. ఆటో అన్నల బలవన్మరణాలు, ఓట్లకు ముందు అభయ హస్తం.. ఓట్లు పడ్డాక శూన్య హస్తం, మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం.. బ్జడెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం, మూడు తిట్లు.. ఆరు అబద్దాలతో పొద్దున లేస్తే బట్ట కాల్చి మీద వేసే పనులు ఇందులో కనబడుతున్నాయని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల విషయంలో విమర్శ కోసం విమర్శ చేయొద్దు.. మీ ప్రభుత్వంలో కూడా కొన్ని డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులకు ఇప్పటికీ జీతాలు అందలేదని గుర్తు చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్‌తో అప్పజెప్పితే అప్పులపాలు, అప్పులకుప్ప చేశారని కాంగ్రెస్ నేతలు అనడం సరికాదు. 2014లో రెవెన్యూ సర్ ప్లస్ రూ. 369 కోట్లు. 2022–23లో రెవెన్యూ సర్‌ప్లస్ రూ. 5,944 కోట్లతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పాం. ఇది వాస్తవం కాదా..? మీరు ఇటీవల ప్రవేశపెట్టిన 2024 బ్జడెట్‌లో రెవెన్యూ సర్‌ప్లస్ 297 కోట్లు. తమకు రూ. 369 కోట్లతో అప్పజెప్పితే రూ. 5944 కోట్లతో అప్పజెప్పాం. ఇది తప్పా..? అప్పుల పాలైంది అని ఎలా అంటారు. జీతాలు ఇచ్చేందుకు అప్పులు తెస్తున్నామని ఆర్థిక మంత్రి అనడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని విశ్వమానవాళి ఎదుర్కొంది. 2019 చివరలో కరోనా వచ్చింది. 2020 మార్చిలో హైదరాబాద్‌కు వచ్చింది. అప్పట్నుంచి రెండేండ్ల పాటు ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. అందుకే అప్పటిదాకా జీతాలు చక్కగా ఇచ్చాం. ఆ తర్వాత కొంత ఆలస్యం జరిగింది.
కరోనా వల్ల ఆర్థిక సంక్షోభం జరిగింది. కరోనా వల్ల ఆర్థిక నష్టం జరిగినప్పటికీ కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, ఎస్సీ, ఎస్టీ దెవలప్‌మెంట్‌కు ఇచ్చే డబ్బులు ఆపొద్దని చెప్పి వాటికి ఇచ్చాం. ఉద్యోగులకు కొందరికి జీతాలు ఆలస్యంగా ఇచ్చి ఉండొచ్చు. నిన్న సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే హరీశ్‌రాబు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్లకు 10 నెలలుగా జీతాల్లేవు అని చెప్పారు. విమర్శ కోసం విమర్శ చేయొద్దు. ఆలోచించండి అని కేటీఆర్ భట్టి విక్రమార్కకు సూచించారు. ప్పులు రెవెన్యూ రిసిట్స్‌కు లోబడి ఉన్నాయి. రెవెన్యూ సర్‌ప్లస్‌లో ఉన్నామంటే జీతాల కోసం అప్పులు చేసే పరిస్థితి లేదు. ఎస్‌వోటీఆర్‌లో అంటే సొంత వనరుల్లో తెలంగాణ టాప్‌లో ఉంది. దయచేసి తప్పు ప్రచారం మానుకోండి. 6 లక్షల 71 వేల కోట్ల అప్పు ఉందని దుష్ప్రచారం చేయడం సరికాదు. అప్పుల విషయంలో హరీశ్‌రావు వివరంగా మాట్లాడారు. గ్యారెంటీలు మాత్రమే ఇచ్చి వాటికి కట్టే అవసరం లేని వాటిని కూడా కలిపి బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలు అయిపోయాక కూడా ప్రతిపక్షంలో ఉండాల్సిన మోడ్‌లో ఉండకూడదు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నికర అప్పు కేవలం 3 లక్షల 85 వేల 340 కోట్లు మాత్రమే. సభను, ప్రజలను తప్పుదోవ పడట్టించే ప్రయత్నం చేయకండి అని కేటీఆర్ సూచించారు. పదేండ్ల ప్రస్థానంలో తెలంగాణ తన సొంత కాళ్ల మీద నిటారుగా నిలబడ్డది. అనేక మంది శాపనార్థాలను తట్టుకొని, సవాళ్లను అధిగమించి ఇవాళ తెలంగాణ సిరిసిపందలతో బారతదేశ భాగ్యరేఖలను మార్చే రాష్ట్రంగా అగ్రభాగాన నిలబడిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్బీఐ గణాంకాలు నిజాలను నిగ్గు తేలస్తున్నాయి. సత్యాల మీద ముసుగులు వేయడం అంత సులభం కాదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. భారతదేశంలోనే తెలంగాణ 74 శాతం డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండించర్‌త్ అగ్రభాగాన ఉన్నట్లు ఆర్బీఐ లెక్కలను సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో కోట్ చేశారు. ఈ విషయంలో మనం చాలా స్పష్టంగా ఇతర రాష్ట్రాలతో పోల్చితే మనం చాలా బెటర్‌గా ఉన్నాం. తెలంగాణలో రూపాయిలో కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ 47 పోతే 53 పైసలు అదనంగా ఉన్నాయి. కేరళలో 82 పైసలు, హర్యానాలో 81 పైసలు, పంజాబ్‌లో 79 పైసలు, వెస్ట్ బెంగాల్‌లో 69, ఏపీలో 61, రాజస్థాన్‌లో 59 పైసలు కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ కింద పోతున్నాయి. జాతీయ సగటు 56 పైసలు. కమిటెడ్ ఎక్స్‌పెండిచర్‌లో అత్యల్పంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ 4వ స్థానంలో ఉంది. తిమ్మినిబమ్మి చేయొద్దని సూచిస్తున్నా. వడ్డీలు, జీతాల కోసం డబ్బులు సరిపోవట్లేదని వారు మాట్లాడడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా

**హైదరాబాద్,నేటిధాత్రి:**
గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారు. చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళు.. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్.. కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్.. భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్.. పాలమూరు జలధారల్లో కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్.. గురుకుల బడిలో కేసీఆర్.. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్.. విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్.. మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్.. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్.. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్.. మీరు కూర్చున్న సచివాలయపు సౌధ రాజసంలో కేసీఆర్.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్.. వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్.. ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్.. అమర దీపం ఆశయల్లో కేసీఆర్.. అని కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించే ప్రయత్నం చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించడం కాదు.. అభిశంసించాలి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించాలని కేటీఆర్ నిలదీశారు. చక్కటి బ్జడెట్ ప్రవేశపెట్టాం.. మమ్మల్ని అభినందిస్తారేమో అని అనుకున్నట్టు భట్టి విక్రమార్క మాట్లాడుతున్నారు. ఎందుకు అభినందించాలి..? ఏం చూసి అభినందించాలి..? ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పినందుకు అభినందించాలా..? డిక్లరేషన్లకు దిక్కు మొక్కు లేకుండా చేసినందుకు అభినందించాలా.? 420 హామీలను తుంగలో తొక్కినందుకు అభినందించాలా..? అభినందించడం కాదు మిమ్మల్ని అభిశంసించాలి. మన దగ్గర రీకాల్స్ సిస్టం లేదు కాబట్టి ఈ రాష్ట్ర ప్రజలు నాలుగేండ్లు భరించాలి తప్ప మరో మార్గం లేదు. ఎన్నో హామీలు, వాగ్దానాలు ఇచ్చి మరిచారు. అరచేతిలో వైకుంఠం చూపించి, నానా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. వాటిని చేయలేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని స్లోగన్‌తో యాడ్స్ చేశారు. ఈ మార్పు మార్పు అనే దానికి పల్ల దుర్గయ్య అనే కవి మంచి పద్యం చెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ పద్యం సరిగ్గా సరిపోతుందని తెలుపుతూ కేటీఆర్ ఆ పద్యాన్ని సభలో చదివి వినిపించారు.

# నేను బాగానే చదువుకున్నా

- రెండు డిగ్రీలు చేసి ..ఉద్యోగం కూడా చేశా
- సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివాడో తెలియదు
- చదువులపై కేటీఆర్, రవేంత్ పరస్పర విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ప్రయివేటు రంగంలో ఉద్యోగాలకు 610 జీవో, ముల్కీ రూల్స్ అవసరం లేదని, అవి కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తాయని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. శాసనసభలో ద్రవ్య వినియమ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి పాలసీలు తెస్తామన్నారు కానీ ఇప్పటి వరకు ఒక్క కొత్త పాలసీ తేలేదు. కేసీఆర్ అంటే జలసీ తప్ప.. ఏ పాలసీ తేలేదు. మహేశ్వరంను న్యూయార్క్‌లా, మూసీని లండన్ థేమ్స్ నదిలా మారుస్తాం అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు. ఎవరి ఇంటెలిజెన్స్ ఏంటో ప్రజలు తేల్చుతారు. నేను చదువుకుని వచ్చాను. నేను రెండు మాస్టర్ డిగ్రీలు చదివాను. పుణెలో మాస్టర్స్‌లో బయోటెలక్నాలజీ చేశాను. న్యూయార్క్ వెళ్లి ఎంబీఏ చేశాను. గుంటూరులో కూడా ఇంటర్ చదివాను. అంతటా చదివాను. సర్టిఫికెట్లు చూపే పరిస్థితి నాకుంది. రేవంత్ రెడ్డిని ఉద్దేశించి.. వారు ఎక్కడ చదువుకున్నారో నాకు తెల్వదు. ఏం చదువుకున్నారో తెల్వదు. నేనైతే కష్టపడ్డాను.. ఉద్యోగం సంపాదించాను. అదే ఉద్యోగం మీద ఇండియాకు వచ్చాను. మరి నాకు ఇంటెలిజెన్స్ ఉందా లేదా అంటే నేను పోటీ పరీక్షలు రాశాను. ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యాను. ముఖ్యమంత్రి గతం గురించి నాకు తెల్వదు కానీ ఆయన గురించి రకరకాలుగా చెప్తారు. ఎవరి ఇంటెలిజెన్స్ ఏందో అందరూ విన్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇక రేవంత్ రెడ్డి చాలా అదృష్టవంతులు. చిన్న వయసులోనే సీఎం అయ్యారు. ఆయన గురించి గొప్పగా చెబుతున్నాను. రేవంత్ రెడ్డి దాదాపు 18 ఏండ్ల నుంచి నాకు తెలుసు. మంచి మిత్రులు.. చాలాసార్లు బయట మాట్లాడుకున్నాం. గత 10 ఏండ్లలో చెడింది.. అదే వేరే విషయం అని కేటీఆర్ తెలిపారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. నేను కొండారెడ్డిపల్లి, తాండ్ర, వనపర్తి, హైదరాబాద్‌లో ప్రభుత్వ విద్య అభ్యసించాను. నేనేం జ్ఞానం కోసం పక్క రాష్ట్రాలకు పోలేదు. గుంటూరు కూడా పోలేదు. 610 జీవో, ముల్కీ రూల్స్ అప్లై చేసినా..
తెలంగాణలోని ప్రతి ఉద్యోగానికి నాకు అర్హత ఉంది. మరి గుంటూరులో చదువుకున్న వారికి అర్హత ఉందో లేదో తెలియదు అని రేవంత్ వ్యాఖ్యానించారు. వెంటనే కేటీఆర్ స్పందిస్తూ.. గుంటూరులో 11, 12 చదివాను. విజ్ఞాన్‌లో చదివాను అనే విషయం చెబుతూనే ఉన్నాను. దాచడం లేదు. కానీ ప్రయివేటు రంగంలో ఉద్యోగం సంపాదించాను. 610 జీవో ప్రయివేటు రంగంలో వర్తించదు.. కేవలం ప్రభుత్వ రంగంలోని ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తుందన్న విషయం గ్రహించాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999